

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 7 నవంబర్ 2024 పేజీలు 13


# అపోహాలు వద్దు

- సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- సర్వేలను అడ్డుకుంటే చర్యలు తప్పవు
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుండి 30 వరకు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఈ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే ను బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని తెలిపారు. సర్వే నిర్వహణకు 150 కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తూ జీవో విడుదల చేశామని, ప్రభుత్వం సర్వే కి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 30 వ తేదీ వరకు

మిగతా 2లో

## గెలవాలంటే అన్ని పార్టీలు
# బీసీలకే ఎమ్మెల్సీ టికెట్లు ఇవ్వాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రానున్న పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసి అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో బీసీ సంఘాల కోర్ కమిటీ సమావేశాన్ని బీసీ సంఘం అధ్యక్షులు సి రాజేందర్ భూపేష్ సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీలు బిసి అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని అన్నారు. గడిచిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను విస్మరించి కుంటి సాకులతో ఎలక్షన్లను ముగించిన పార్టీలు ఈ ఎన్నికల్లో బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ స్థానాల్లో పార్టీలు గెలవాలంటే విద్యావంతులైన బీసీ ఓటర్లు అధిక సంఖ్యలో నిర్ణయక శక్తిగా ఉన్నారని వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే విద్యావంతులైన బీసీ ఓటర్లు బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అధిక శాతం ఉన్న బీసీలకు దేశంలో అన్యాయం చేస్తున్నారని ఆవేదన చెందారు.

మిగతా 2లో

## హైటెక్ సిటీ మెడికవర్
# హాస్పిటల్‌లో దారుణం

- ఆసుపత్రి యాజమాన్యం ఠాగూర్ సినిమాలో ఆస్పత్రి సీన్ చూపించారు
- అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చిన జూనియర్ డాక్టర్ నాగప్రియ చికిత్స పొందుతూ మృతి
- ఇప్పటి వరకు మూడులక్షలకు పైగా డబ్బు కట్టిన కుటుంబీకులు
- ఇంకా రూ. 4లక్షలు కడితేనే డెడ్ బాడీ ఇస్తామన్న ఆస్పత్రి వర్గాలు




వివరాలు 2లో

## మంచినీటి వృథాను
# అరికట్టండి సారు..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లోని రాజ్ మహల్ లో బస్తీలో గత 40 రోజులుగా నీరు వృాఎధాగా పోతుండడంతో ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పద్మశాలి భవనంకు ఎదురుగా ఉన్న మంచినీటి పైపులైనుకు జలమండలి అధికారులు నూతన వాలు వేసి వృాఎధాగా పోతున్న నీటిని అరికట్టాలని కోరారు. దీనిపై డీజీఎం కృాఎష్ణను గత 40 రోజులుగా సంప్రదిస్తున్నమని అన్నారు .. రెండు, మూడు రోజుల్లో సరిచేస్తానని హామీ ఇవ్వడం తప్ప అరికట్టింది లేదని బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ చెప్పారు.

మిగతా 2లో

## ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌ను
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వైఖరి వీడాలి



కూకట్‌పల్లి,మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓల్డ్ బోయిన్ పల్లి నాయకులు కార్యకర్తలు సమిష్టి కృాఎషి వల్ల నియోజకవర్గంలోనే అత్యంత మెజారిటీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో వచ్చిందని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

మిగతా 2లో

# అపోహాలు వద్దు

**మొదటి పేజి తరువాయి :** సర్వే జరుగుతుందని, ముందుగా ఎన్యుమరేటర్ బ్లాక్ గా గుర్తించిన మ్యాప్ ప్రకారంగా ఇళ్లను సర్వే చేసి స్టికర్ వేసి ఇంటి యజమానులకు సమగ్ర కుటుంబ సర్వే పై సమాచారం ఇచ్చి, 9వ తేదీ నుండి ఇంటింటి కుటుంబ సమగ్ర వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. సర్వే పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక కోటి 17 లక్షల 44 వేల ఇండ్లు సర్వే చేయడానికి 88 వేల ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఒక్కో ఎన్యూమరేటర్ కు 150 ఇండ్లు కేటాయించారని, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్ లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే తో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగవని, ఈ సర్వే భవిష్యత్తులో అందరికీ న్యాయం జరిగే విధంగా దోహదపడుతుందన్నారు. ఈ సర్వే తో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. సుహృద్భావ వాతావరణంలో సర్వే జరగాలని, అందుకు తెలంగాణ యావత్ సమాజం, స్వచ్ఛంద సంస్థలు, అన్ని కుల సంఘాలు, ప్రతి పక్ష నాయకులు సహృదయంతో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదని, అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేసారు. సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు. సమాచార సేకరణ అధికారికి పూర్తిగా సహకరించి సమగ్ర సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యూమరేటర్లను, 1728 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే సమయంలో ఎన్యూమరేటర్లు ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ జంటనగరాల ప్రజలందరూ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నేటి నుంచి 30 వ తేది వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందని, ప్రజలందరూ సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇంటింటికి వెళ్లి ఓపికగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఎన్.జి.ఓ లు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సర్వేకు సహకారం అందించాలని కోరారు. అనంతరం ఎన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించిన (పెన్ను, ప్యాడ్, పెన్సిల్, షార్ప్నర్, సీడీ రైటర్ తో పాటుగా ఎన్యుమరేటర్ మార్గదర్శి బుక్ లెట్) సామాగ్రి కిట్ లను మంత్రి, మేయర్, డిప్యూటీ మేయర్, కలెక్టర్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కమీషనర్లు ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, స్నేహ శబరీష్, అలివేలు మంగతాయారు, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి,జోనల్ ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రజినీ కాంత్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గెలవాలంటే అన్ని పార్టీలు బీసీలకే ఎమ్మెల్సీ టికెట్లు ఇవ్వాలి

**మొదటి పేజి తరువాయి :**76 ఏళ్లుగా అధికారం అనుభవిస్తున్న అగ్రకులాలు రాజ్యాధికారంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించకుంటే తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని చెప్పారు. దశాబ్దాలుగా దేశంలో బీసీల రాజకీయ ప్రాధాన్యం 14% దాటలేదని వాపోయారు. దేశంలో మొత్తం ఉద్యోగాల్లో బీసీలు తొమ్మిది శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తలకు 16 లక్షల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టి 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో బీసీ ఓటర్లు బీసీలకే ఓటు వేయాలని ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి యువజన సంఘం నేతలు రాజ్ కుమార్ రామకృష్ణ భూపేష్ సాగర్ అనంతయ్య శివకుమార్ సి రాజేందర్ శ్రీనివాస్ మోడీ రాందేవ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**మొదటి పేజి తరువాయి :**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తలు తమ డివిజన్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. డివిజన్లోని బోయిన్ చెరువు అభివృద్ధి పనులు రోడ్లు డ్రైనేజీ పనులు మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలను రాకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో నియోజకవర్గం పైన ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకోవడం దారుణమని అన్నారు. అదేవిధంగా అధికారులు పనులు చేయకుండా నిర్లక్ష్య వైఖరికి పాల్పడుతున్నారన్నారు. డివిజన్లో వీధిలైట్ల కోసం అధికారులను సంప్రదించగా రెండు నెలల సమయం పడుతుందని చెప్పడం విడ్డూరమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రజలు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వంలో 6 గ్యారంటీలను గాలికి వదిలేసి గారడి చేయడం తప్ప అభివృద్ధి దృష్టిసారించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం దగ్గరవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, బాలరాజ్, ఎజాజ్, జంగయ్య, ఉదయ్ యాదవ్, అవినాష్, లలిత, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి వృధాను అరికట్టండి సారు..



**మొదటి పేజి తరువాయి :**సమస్యను వివరించిన వృధా నీటిని అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నట్లు తెలిపారు. వెంటనే మంచినీటి పైపులైనుకు మరమ్మతు చేసి నీరు వృధాగా పోకుండా అరికట్టాలని ఆయన జలమండలి అధికారులకు మొరపెట్టుకున్నారు.

## హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్‌లో దారుణం

కొండాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని హైటెక్ సిటీ మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం ఠాగూర్ సినిమాలో ఆస్పత్రి సీన్ చూపించారు. అందులో అవినీతికి అలవాటు పడ్డ డాక్టర్లు.. డెడ్ బాడీకి ట్రీట్మెంట్ చేస్తారు. ఆనక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు లక్షల డబ్బు డిమాండ్ చేస్తారు. డెడ్ బాడీ కావాలంటే పూర్తి డబ్బు కట్టాల్సిందేనని ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతారు. సరిగ్గా అలాంటి సంఘటనే హైదరాబాద్లోని హైదరాబాద్ లోని హైటెక్ సిటీ మెడికోవర్ ఆస్పత్రిలో జరిగింది. జడలు విప్పుకున్న దెయ్యంలా ఆ ఆస్పత్రిలో అవినీతి విలయతాండవం చేస్తుంది. అనారోగ్యంతో మరణించిన జూనియర్ డాక్టర్ మృతదేహంతో శ్మశానంలో రాబందుల్లా చుట్టుముట్టారు. అనంతరం కుటంబ సభ్యులకు ఆ డెడ్ బాడీ ఇచ్చేందుకు లక్షల్లో బేరసారాలు చేశారు. ఈ అమానవీయ ఘటన హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఉన్న మెడికోవర్ హాస్పిటల్లో జరిగింది.నాగప్రియ అనే జూనియర్ డాక్టర్ అనారోగ్యంతో హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఉన్న మెడికోవర్ హాస్పిటల్కి వచ్చారు. అయితే అక్కడ ఆమె వైద్యం చేస్తున్న క్రమంలో కుటుంబ సభ్యులను వెంటనే రూ.3 లక్షలు కట్టాలని, డబ్బు కడితేనే ట్రీట్మెంట్ చేస్తామని వైద్యులు తెలిపారు. దీంతో నాగప్రియ తల్లిదండ్రులు ఈ రోజు ఉదయం రూ.3 లక్షలు కట్టారు. అయితే కాసేపటికే నాగప్రియ చనిపోయిందంటూ వైద్యులు తెలిపారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఏమాత్రం కనికరం కూడా లేకుండా, మృత దేహంతో కూడా బేరసారాలకు దిగారు. నాగప్రియ డెబ్ బాడీ కావాలంటే రూ.4 లక్షలు కట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికే రూ. 3 లక్షలు చెల్లించామని మృతదేహాన్ని అప్పగించాలని మృతురాలి కుటుంబ సభ్యులు కళ్లావేళ్లాపడ్డా.. ఆసుపత్రి యాజమాన్యం కనికరించలేదు. డబ్బు కట్టేంత వరకు మృతదేహాన్ని ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు. దీంతో నాగప్రియ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతూ స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో తమ గోడు చెప్పుకుని బావురుమన్నారు. అరికెపూడి గాంధీ కాల్ చేసిన ఆసుపత్రి యాజమాన్యంలో తీరు మారలేదు.డబ్బు కట్టేంత వరకూ తమ బిడ్డ మృతి చెందిన విషయం చెప్పలేదని, డబ్బు తెచ్చేంత వరకూ నాగప్రియకు వైద్యం ఆపేయడం వలనే చనిపోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెడికోవర్ హాస్పిటల్ వద్ద బంధువులు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. నాగప్రియ నిన్న రాత చనిపోయిందని, డబ్బు కోసం ఆ వార్త చెప్పకుండా ఈ రోజు ఉదయం డబ్బు కట్టిన తర్వాత చెప్పడంపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న మెడికవర్ హాస్పిటల్పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు వెంటిలెటర్పై చికిత్స పొందుతూనే తమ హాస్పిటల్ చేరినట్లు ఆస్పత్రి యాజమాన్యం వివరణ ఇచ్చింది.

### ఈనెల 9వ తేదిన ఇబ్రహీంపట్నంలోని శాస్త్రి గార్డెన్‌లో నిర్వహించే మాల-

## మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఇబ్రహీంపట్నం పట్టణంలోని శాస్త్రి గార్డెన్‌లో ఈనెల 9వ తేదిన నిర్వహించే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే "మాల-మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం"ను దిగ్విజయం చేసేందుకు నియోజకవర్గంకు చెందిన అన్ని విభాగాలకు చెందిన మాలలందరు భారీగా తరలివచ్చి, ఆత్మీయ సమ్మేళనంకు బ్రహ్మరథం పట్టాలని సమ్మేళనం క న్వీనర్ కన్వీనర్లు, ప్రతినిధులు లకుమాళ్ళ మారయ్య,గ్రూప్-1 అధికారి బాలచందర్,రిటైర్డు తహసిల్దార్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్, హనుమండ్లు కృష్ణ, అంగధకుమార్,గోరంటీ యాదయ్య,ఆర్టీసి డి.వి.ఎం. రాములు,సంగి,హయత్‌నగర్ సంగి జంగం, కన్వీనర్ ,సలహాదారులు తోడే బాలచందర్,సామర్తి మల్లేష్‌కుమార్, ఈగల రాములు, రంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బండి మహేష్,అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బండి నర్సింగ్‌రావు,3వ వార్డు కౌన్సిలర్ శ్రీభర్తాకి జగననూలక అంగద్,యాంజాల లక్ష్మయ్య, భర్తాకి పోచననమాల, ఏంజాల్ మున్సిపాలిటి సభ్యులు కాలూరి రవి శేఖర్,ఓనమాల చక్రపాణి,ఉపాధ్యయ సంఘం టి.ఎస్.యు.టి.ఎఫ్. సభ్యులు లకుమల్ల కిరణ్‌కుమార్, కొరివి రవి, యాచారం మండల ఇన్‌ఛార్జీ కశమల్ల యాదయ్య, ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు భర్తాకి రాజు, బత్తుల భార్గవ్,నాగన్‌పల్లి నివాసి లకుమల్ల మనోజ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలందరు ఒకేత్రాటిమీదికివచ్చి,తమ ఐకమత్యంను చాటిచెప్పి,ఏస్సీ వర్గీకరణను నిరసిస్తూ తమ సత్తాను చాటిచెప్పేందుకు మహిళలు,పురుషులు, యువతి,యువకులు,ఉద్యోగులు భారీగా తరలివచ్చి,ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేసేందుకు నడుంబిగించాలని వారు కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలవారిగా ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించిన అనంతరం నగరంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ,మాలల గర్జన సభను పెద్ద ఏత్తున నిర్వహిస్తారని,ప్రస్తుతం నియోజకవర్గాలవారిగా నిర్వహించే మాల-మాల ఉద్యోగుల అత్మీయ సమ్మేళనంకు తరలివచ్చే కుల ఆత్మీయులందరికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా శాస్త్రి గార్డెన్‌లో అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేపడుతున్నట్లు వారు చెప్పారు.

# ఆల్వాల్ సర్కిల్‌లో ప్రారంభమైన సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే

## సిబ్బందికి వివరాలందించి సహకరించాలి : డిసి. శ్రీనివాస్ రెడ్డి







ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయట్టిన సామాసజిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, కుటుంబ సర్వే బుధవాస్రం ఆల్వాల్ సర్కిల్ లోని 133, మచ్చబోల్లాసరం,134ఆల్వాల్,135వెంకటాపురం డివిజన్లలో సర్వే లో మొదటి రోజు బుధవారం కార్పొరేటర్లు, అధికాశ్రులు, సిబ్బంది కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్వాల్ ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వే లో వివరాలను ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సేకరించాలని, సేకరించిన సమాచారన్ని నిర్దేశిత వుస్తకాలలో నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఆల్వాల్ వాసులు మీ ఇంటికీ వచ్చిన సిబ్బందికి సహకరించి వారడిగిన సమాచారన్ని పూర్తి స్థాయిలో అందించి సహకరించాలని కోరారు. మీరందించిన సమాచాసరాన్ని గొప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇతరులెవరికి మీ సమాచారాన్ని అందజేయడం జరుగదన్నారు.

133, మచ్చబోల్లారం డివిజన్, సూర్యానగర్ లో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ జి. హెచ్. ఎమ్. సి. ఆల్వాల్ ఏ. ఎమ్. సి. నర్సిహ్మ రెడ్డి, తో కలసి సర్వే లో పాల్గొన్నారు.

134, ఆల్వాల్ డివిజన్ లో...

ఆల్వాల్ డివిజన్ లో కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తో కలసి ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వారి వెంట ఏంటమాలోజిస్ట్, ఎస్. ఎఫ్. ఏ., లు, పొదువు సంఘాల ప్రతినిధులు, ఆశా వర్కర్లు, సూపరింటెండెంట్ స్వామి, పి. ఓ. మదన్ మోహన్, ఏ. ఈ., అభిషేక్, నాయకులు మాలకేష్ గౌడ్, శరణ గిరి తదుతరులు ఉన్నారు.

135, వెంకటావురం డివిజన్ లో...

తెలంగాణ ప్ర భుత్వ ఆదేశాలకనుగుణంగా సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల, కుటుంబ సర్వే లో బుధవారం కార్పొరేటర్ సభిత అనిల్ కిషోర్ జి. హెచ్. ఎమ్. సి., వార్డ్ అధికారి నారాయణ,సిబ్బందితో కలసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి స్టిక్కర్ లను అతికించారు.

# హైకోర్టు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని హైకోర్టు కాలనీలో శానిటేషన్ సమస్య ఉందని కాలనీ వాసులు తెలపడంతో సంబంధిత శానిటేషన్ జవాన్ యాదయ్యతో కలసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కాలనీవాసులకు శానిటేషన్ వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని జవాన్ యాదయ్యకి, సూపర్ వైజర్ శ్రవణ్ కి సూచించారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన అవశ్యం : కార్పొరేటర్ రాజ్యలక్ష్మి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం నేరేడ్ మెట్ పోలీసు ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..ఎక్కడ పడితే అక్కడ దొంగల ఆక్ర్యాఎత్యాలు, పోకిరిల బెడద అధికమైనాయని , స్థానిక మహిళలు తనకు ఫిర్యాదు చేస్తున్నారని, వీటిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం సైబర్ క్రైమ్ పై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మొబైల్ ఫోన్ లు వాడకంపై పలు తగు జాగ్రత్త లను వివరించారు. ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాలు, వాటినుంచి ఎలా రక్షించు కోవాలన్న దానిపై ఆయన అవగాహన కల్పించారు. ఫేస్ బుక్, వాట్సప్ లలో గుర్తు తెలియని వారితో వ్యక్తిగత వివరాలు బహిర్గతం చేయవద్దని, వారు పంపిన లింక్ లు క్లిక్ చేయరాదని సూచించారు. ఈ కార్య క్రమంలో హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అధికారులకు అందించాలి

## పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి జరుగనున్న సమగ్ర కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో వివేకానంద నగర్లోని సప్తగిరి కాలనీలో గల పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఇంటికి కూకట్ పల్లి సర్కిల్ డీసీ కృాఎష్ణయ్య, జిహెచ్ఎంసి అధికారులు స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నో ఏండ్ల కళ నెటీతో నెరవేరునని, సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. నిజాలు మాత్రమే చెప్పాలని అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.



కాప్రా,మేజర్ న్యూస్ :

సామాజిక,ఆర్థిక,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వేను బుధవారం మీర్ పేట్ హెచ్ బికాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆయన నివాసంలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమగ్ర ఇంటింటీ కుటుంభ సర్వే ప్రశ్న పత్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి షాహనవాజ్, బిల్ కలెక్టర్ నరేష్,సర్వే అధికారులు,ఎన్యుమరేటర్లు పాల్గోన్నారు.

---

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R.DISTRICT AT: HAYATHNAGAR
I.A.No. OF 2024
IN
O.S.NO. 800 OF 2024

BETWEEN
NenavathRajli& others ...Petitioners/Plaintiffs
AND
1. The Tahsildhar, Hayathnagar Mandal, R.R.District
2. All concerned ...Respondents/Defendants

To
ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above Suit for Declaration to declare that the Plaintiffs herein are the absolute Owners and Possessors to the residential plot bearing No. 86 Northern Part , measuring 100 sq.yards or 83.61 sq.mtrs in Survey Nos.285 and 286 situated at Ragannaguda H/o, Turkayamjal village, Hayathnagar Revenue Mandal. Ranga Reddy District. in the SUIT SCHEDULE PROPERTY being the Legal Heirs and Successors of deceased late Nenavath Krishna, S/O. NenavathVasya , who died on on 26.02.2013 at HBL Company, BhoothpurVillage&Mandal, MahaboobnagarDist. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 18/11/2024at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY
All that part and parcel of Residential plot bearing No. 86 Northern Part , measuring 100 sq.yards or 83.61 sq.mtrs in Survey Nos.285 and 286 situated at Ragannaguda H/o, Turkayamjal village, Hayathnagar Revenue Mandal. Ranga Reddy District. Sale Deed bearing documents No.265/2013 Dated 09-01-2013 of sub-registrar office vanasthalipuram , R.R.Dist , is within the jurisdiction and bounded by NORTH : PLOT.NO.85, SOUTH : PLOT.NO. 86 SOUTHERN PART EAST : 30' FTS wide road WEST : Neighbours Land

(BY ORDER OF COURT)
Sd/- (Madugula Hari Prasad) Advocate, Hyderabad. Counsel for the Plaintiffs

---

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOUR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L B.NAGAR
O.S.NO. 810 OF 2024

BETWEEN:
Mohemmed Nafees & Others ... Plaintiffs
AN D
THE TAHSILDAR, Ghatkesar (Mandal) R.R. District & Others ... Defendants

To,
All the Concerned,
The general public is here by informed that, the above named Plaintiffs are filed the above Case for Declaration, to declaring the Plaintiffs are the legal heirs of deceased Kurma Siddhartha, Consequently declare the Plaintiffs are successor and owners of schedule of property, i.e, All that the half of the undivided share over the House on Southern Portion of Plot No.7 and Northern Portion of Plot No.9, H.No.3-92/A/14, admeasuring 162.66 Sq.Yards or 136 Sq.mts forming part of Sy.No.45, situated at Narapally Village and Grampanchayath, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District and Bounded On: North: Plot No.7 Northern Portion, South:PlotNo.9 Middle Portion, East: Neighburs Land in Sy.No.45/Part, West:30 Feet Wide Road, If any person or persons are interest/concerned they may appeared and filed any objections if any, before the above Hon'ble court on 17-12-2024, At.10.30 AM, failing which the matter will decide on the material are available.

By order of the Court
CH. GANESH K.Ramanaiah
Advocates, H.No.8-12-43/1,
TNGO's Colony, Mailardevarpally,
R. R. District-77 Ph.No.9441851314

---

IN THE COURT OF
IV ADDITIONAL SENIOR CIVIL
CIVIL JUDGE RANGAREDDY
DISTRICT AT LB NAGAR
OS No.1895 of 2017

BETWEEN:
**Kotha Uttam Kumar** .....Plaintiff
And
**Shri K Anil kumar**
& others .....Defendants

To,
D-6 Sri Paladi Sharath, S/o. P Venkateshwar Rao (R-6)
Aged about 43 years Occ. Pvt Employee
R/o. Plot No.23 H.No. 5-3-104/2
Maharaj Manzil, Gouthami nagar
Vanasthalipuram, Hyderabad- 500 070

D-7 Smt P Ashwini W/o P Praveen Kumar (R-7)
Aged about 31 years Occ. House wife
R/o. H.No. 18-3-463/1/165, Shivaji Nagar
Outside Rajanna Bouli Charminar
Hyderabad- 500 053

D-8 Sri Sunkoju Rajamohana Chary (R-8)
S/o. S Parandumulu, aged about 48 years
Occ. Business R/o. Plot No. 19 SP, Kuntloor
Village, Abdullapurmet Mandal,
Ranga Reddy, Dist - 501505

Please take notice that the above suit is file for partition and possession against the Defendants in respect of the schedule properties and the Hon'ble Court was pleased to order notice to Defendants No.6 to 8 and the said suit is posted on 05-12-2024 for your appearance at 10:30AM before the above said Hon'ble Court in person or through an Advocate failing which the said suit was be heard and determined exparte

BY ORDER OF THE COURT
**RA Achuthanand,** Advocate
H.No.1-1-651/7/1, Gandhi Nagar,
Hyderabad- 500180 Tel : 040-27613027

---

IN THE COURT OF THE HON'BLE
I ADDL. JUNIOR CIVIL JUDGE- CUM -
V ADDL. MM COURT, UPPAL,
MEDCHAL-MALKAJGIRI DISTRICT,
AT: L.B.NAGAR
O.S.No. 774 OF 2024

Between:
**1. Siddam Ratna Kumari,**
W/o. Late Siddam Venkata Ramana Rao,
**2. Siddam Chakradhara Rao,**
S/o. Late Siddam Venkata Ramana Rao,
Both 1 and 2 are R/o. Block C-2, Flat No.507, Janapriya Lakefront Apts., Nr. Kapra Lake, ECIL Post, Hyd-62.
**3. Siddam Srikanth,** S/o. Late Siddam Venkata Ramana Rao, R/o. H.No. 9-D, Pradhampuri Colony, Nr. Ramalayam Temple, Beside Kapra Lake, ECIL Post, Hyd-62.
**4. Chinta Krishnaveni,** D/o. Late Siddam Venkata Ramana Rao, R/o. H.No. 1-4-210/17/A, Pradhampuri Colony, Kapra Lake, ECIL Post, Hyd-62. ...Plaintiffs
**AND**
**1. The Tahsildar,** Ghatkesar Mandal, Medchal-Malkajgiri.
**2. All Concerned** ...Defendants
**To,**
**All Concerned**
Please take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare the Plaintiffs as Legal Heirs and Successors of **Late Siddam Venkata Ramana Rao,** who died intestate on 07.02.2019 in respect of Suit Schedule Property. The above suit in O.S.No. 774 of 2024 stands posted to **28.11.2024 at 10.30 A.M**. before the above said Hon'ble Court calling for objections if any from the General Public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or through Pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

**SCHEDULE OF PROPERTY**
All that Open Plot No. 38 in Survey No. 36 Part, admeasuring 280 Sq.yds or 234.08 Sq.Mtrs, Situated at Pocharam Village, Ghatkesar Mandal, Ranga Reddy District, under S.R.O. Narapally, and bounded by: : **North** : Srinivas Nagar, **South** : 25' Wide Road, **East** : Plot No.37, **West** : Plot No.39.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**VARIKUPPALA RAMULU,**
Advocate & Associates,,
P.No.2, Shanthi Surabhi Complex, 2nd Floor, Brundavan Colony, Rd.No.1, Dr. A.S.Rao Nagar Main Raod, Opp. Tanishiq Showroom, Hyd-500062. **Cell :9948643258**

సూర్య
www.suryaa.com
గురువారం
7 నవంబర్ 2024

# కుష్టు నిర్మూలన సాధ్యం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కుష్టు వ్యాధిగ్రస్తులకు, వ్యాధి పీడుతులకు, వారి కుటుంబ సభ్యులకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించే నిమిత్తము మరియు వ్యాధి పీడుతులకు మెరుగైన సేవలు అందించే నిమిత్తము అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పురానాపూల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు మరియు డిజేబులిటీ ప్రివెన్షన్ ఎండ్ మెడికల్ రిహాబిలిటేషన్ క్యాంపైనుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ గారు, స్టేట్ లెప్రసి ఆఫీసర్ డాక్టర్ జాన్ బాబు గారు, హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట , డిస్ట్రిక్ట్ లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ విజయనిర్మల , పాణిపుర ఎస్పిహెచ్వో డాక్టర్ శశికళ , స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ బుష్రా అంజుమ్ డిఎన్ఎమ్ఓ డాక్టర్ ప్రదీప్ పి ఎం ఓ వనిత డిపిఎమ్ఓ జీడి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో పనిచేసే కార్యకర్తలు ఎంతో అంకితభావంతో స్వచ్ఛంద సేవాగుణముతో పనిచేస్తూ యుగయుగా లనాటి కుష్టు వ్యాధిని మనదేశము నుండి 2027 నాటికి పూర్తిగా పాౖరదోలే ధృఢ నిశ్చయముతో ముందుకు సాగుతున్నాము అని అన్నారు. స్టేట్ లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ కుష్టు వ్యాధి అతి సర్వసాధారణమైన వ్యాధి, శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నయెడల దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత బహుళ ఔషధ చికిత్స తీసుకున్న ఎడల ఎటువంటి అంగవైకల్యము లేకుండ పూర్తి స్వస్థత చేకూరుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమములో పాల్గొన్న వైద్య ఆరోగ్యసిబ్బంది సేవలను కొనియాడారు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ 1983 నుండి జాతీయ కుష్టునిర్మూలనా కార్యక్రమములో స్వచ్ఛంద ప్రభుత్వ రంగంలో పనిచేస్తూ 40 సంవత్సరాలు అంకితభావముతో మెరుగైన సేవలతో నలుబది వేలు పైగా కుష్టువ్యాధి పీడితలకు స్వస్థతను సమకూర్చిన గంట దాలినాయుడు డి పి ఎం ఓ గారు తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. గంట దాలినాయుడు డి పి ఎం ఓ ని ఘనంగా సత్కరించారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం – హైదరాబాద్ జిల్లా సిబ్బంది, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు రాధాకిషన్, హరిశ్చంద్రప్రసాద్, కే. శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, మర్షూ రుద్దీన్, ధారాణికుమార్,జ్యోతిబాయ్ , కే.జ్యోతి, లక్ష్మి, శ్రీనివాస రెడ్డి , ఫీజియోథెరపిస్టు సత్యన్నారా యణ, సంతోష్ మరియు డి ఎస్ ఓ పాండురంగారెడ్డి పాల్గొన్నారు

# హిమాయత్ నగర్‌లో అట్టహాసంగా ప్రారంభమైన సమగ్ర కులగణన సర్వే

## ప్రారంభించిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా తెలంగాణ రాష్ట్రాన్ని చూపేందుకు కుల గణనను అధికారికంగా రాష్ట్రంలో ప్రారంభించింది. హిమాయత్ నగర్ లో బుధవారం అధికారులు, రాజకీయ నాయకులు కలిసి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పేరిట కులగణన ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విట్టల్వాడి బస్తీలో స్థానిక కార్పొరేటర్ గడ్డ మహాలక్ష్మి రామన్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సర్వేలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల సమాచారాన్ని ఇంటింటికి వెళ్లి అధికారులు సేకరించనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రజలు వారి కుటుంబ వివరాలను అధికారులకు చూపించి నమోదు చేసుకోవాలని అన్నారు. 76 ప్రశ్నలతో ప్రతి కుటుంబానికి చెందిన సమాచారాన్ని ఎన్యుమరేట్స్ సేకరించనున్నట్లు చెప్పారు. కులాల వారీగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి స్థితిగతులపై సమగ్రంగా వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మూడు రోజులు, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే పూర్తి అనంతరం స్టిక్కర్ ను అధికారులు గుర్తుగా అంటించనున్నట్లు తెలిపారు. కనుక ప్రజలు అధికారులకు అందుబాటులో ఉండి తమ వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వనజ,



ప్రాపర్టీ టాక్స్ ఇన్స్పెక్టర్ సాయినాథ్, ఎం సి రవీందర్ గౌడ్, బిల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము, సరస్వతీ, సత్యనారాయణ, నాయకులు ప్రియా రాజ జైశ్వాల్ ,ప్రదీప్ రెడ్డి, సంజీవరెడ్డి ,రమేష్ ,డేవిడ్, మహేష్, అనీష్ ,మన్సూర్ ,భాషా, సందీప్ ,శేఖర్, శివకుమార్ ,సుజాత, అనూష తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి , మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లో పలు కాలనీలు, బస్తీలలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు.ఈ మేరకు బుధవారం ఆమె, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని అనేక కాలనీలలో సమస్యలు తాండవిస్తున్నా యన్నారు. ప్రధానంగా పారిశుద్ధ సమస్యలు అధికంగా ఉన్నాయని, సిబ్బంది సరిపోవటం లేదని తెలిపారు. అదనంగా ఎస్ ఎఫ్ఏ లను నియమించాలని కార్పొరేటర్ కోరారు. తన వినతికి మేయర్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందించారని త్వరలో సమస్యల పరిష్కార మవుతాయని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# విజేతల పేర్లు ప్రకటించిన సారస్వత పరిషత్తు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన శ్రీమతి కోడూరి శాంతమ్మ స్మారక కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం పోటీలలో విజేతల పేర్లను ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 80 పాఠశాలల నుంచి 750 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ రచనలను పంపగా పరిషత్తు న్యాయ నిర్ణేతల చేత పరిశీలింప చేసింది. మొత్తం మీద 59 మంది విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందచేస్తామని, మరో 76 మందికి రెండవ శ్రేణిలో ప్రత్యేక ప్రశంస కింద జ్ఞాపిక తో సత్కరిస్తామని పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే బాలల సాంస్కృతికోత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పాటలు, వక్తృత్వం,పుస్తక సమీక్షా రచన, ఏకపాత్రాభినయం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయనున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపయుక్తమయ్యే మరికొన్ని అంశాల్లో సదస్సులు కూడా ఆరోజు జరుగుతాయని అన్నారు. బహుమతులు రాని వారికి కూడా ఈ పోటీల్లో పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.

# ఢిల్లీలో లీడర్ అవార్డు అందుకోనున్న స్థపతి



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : పాలమూరు వాస్తవ్యులు దుర్గ స్థపతి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సైబర్ లా పట్టభద్రుడై తెలంగాణ హై కోర్టు న్యాయవాది గా మరియు ప్రముఖ పొలిటికల్ కన్సల్టంట్ గా పేరొంది , పేరొందిన రాజకీయ నాయకులకు రాజకీయ సలహాదారుగా ఉంటూ పలువురు విద్యార్థులకు తనవంతు సహాయం చేస్తూ, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలకు సేవలందిస్తూ సమాజ శ్రేయస్సుకు చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ సంస్థ లీడర్ అవార్డు ను ప్రకటించింది. విశ్వకర్మ లీడర్ అవార్డు ను హర్యానా గవర్నర్ దత్తాత్రేయ గారి చేతుల మీదుగా ఈ అవార్డును ఈనెల 13న డిల్లి లో అందజేయడం జరుగుతుంది.సామాజిక, రాజకీయ, విద్యా , ఆర్థిక, వైద్య, వృత్తి పరమైన రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డుతో సంస్థ లీడర్ అవార్డులను అందిస్తుంది.నిర్వాహకులు పుష్పగిరి కి స్థపతిధన్యవాదాలు తెలిపారు

# కులగణన ప్రారంభం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీసులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన కార్యక్రమాన్ని ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ ప్రారంభించారు, డీఎంసీ కాదిర్, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్, కార్యదర్శి శ్రీకాంత్, రాజమోహన్, ముచ్చ కుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, పాశం రవి, జాంగిర్, వంశీ, కుమారస్వామి, జిహెచ్ఎంసి ఏఈ మురళి, మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన మన బాధ్యత

## కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించి భాగస్వాములు కావాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పిలుపునిచ్చా రు. హస్తినాపురం డివిజన్ తుల్జా భవాని నగర్ లో కుల గణన పై జరిగిన సర్వేలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పటేల్, డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్, కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని సర్వే కొచ్చిన అధికారులకు సహకరించి వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల కులగణన సర్వేన విజయవంతం చేయాలని ఇంటి యజమానితో పాటు కిరాయిదారులు తమ తమ వివరాలను ఇవ్వాలని పేర్కొన్నారు.

# ఘనంగా తపస్య గ్రాడ్యుయేషన్ డే..




ముషీరాబాద్ /రవీంద్ర భారతిమేజర్ న్యూస్: తపస్య కామర్స్ , మేనేజ్మెంట్ కాలేజ్ గత 15 సంవత్సరాలుగా నగరం లో విశేషమైన విజయాలను సాధిస్తుంది.రవీంద్రభారతి లో 2021– 24 విద్యా సంవత్సరానికి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ముపాళ్ళ శ్రీధర్ ,డాక్టర్ సుమంత్ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు. డాక్టర్ కమతం శ్రీనివాస్ ( ఓయూ అడిషనల్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్) ,ప్రొఫెసర్. వీ.బాలకిష్టారెడ్డి ( చైర్మన్ జీ సీఈ హెచ్ ఇ) అతిథులుగా హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించారు.శుభాకాంక్షలు తెలిపారు.

# మూసి సాకుతో పేదల ఊపిరి తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● ఫార్మా మాఫియాను కూల్చి పేదల ఇండ్లు కూల్చండి ● సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి ● మూసి నదీతీర జనాభాకు హాని కలిగించే విధంగా ప్రభుత్వ చర్యలు ● ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ● మూసీ నది బాధితులకు మద్దతుగా ఆప్ సామూహిక సంతకాల సేకరణ ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మూసీ ని అత్యంత కలుషితమైన నదులలో ఒకటిగా మార్చిన ఫార్మా మాఫియాను మొదట కూల్చి , పేదల పునరావాసం అనంతరం వారి ఇళ్ళు కూల్చాలి గాని మూసి సాకుతో పేదల ఊపిరి తీయొద్దని సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. హైదరాబాద్ శివార్లలోని ఫార్మా కంపెనీలు పరిశ్రమల వ్యర్థాలను యథేచ్ఛగా మూసి నదిలోకి వదులుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని నియంత్రించే చర్యలు తీసుకోకుండా మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ ఎలా చేపడుతారని, ప్రజల జీవన ప్రమాణాలను ఎలా కాపాడుతారని అయన ప్రశ్నించారు. మూసీ బాధితులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ వారికీ మద్దతుగా హైదరాబాద్, లిబర్టీ చౌరస్తాలో బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ సామూహిక సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి సంతకం పాశం యాదగిరి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నది కాలుష్యం నుండి ప్రజలను రక్షించడానికి ముందుగా ప్రభుత్వం చర్యలు చేపట్టి అనంతరం నది ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. నీటిని శుభ్రపరచడానికి అవసరమైన చర్యలు, నది ఒడ్డున నివసించే వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అధ్యయనం చేసి ,వారికీ పునరావాసం, జీవనోపాధి కల్పించి ప్రక్షాళన చేపట్టాలని కోరారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనం కోసం నదీతీర జనాభాకు హాని కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు. డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) మరియు పునరావాస పాలసీ లేకుండానే ఎందుకు ప్రాజెక్టును వేగవంతం చేసి పేదల ఇళ్ల కూల్చివేతలు చేస్తున్నారని అయన ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అమలుపై డిపిఆర్ ప్రకటనతోపాటు అఖిల పక్ష పార్టీల కమిటీ వేసి వారి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగాలని హెచ్చరించారు. నేషనల్ రివర్ కంట్రోల్ ప్లాన్ మరియు జల్ శక్తి అభియాన్ వంటి పథకాల కింద మూసీ నది శుద్ధీకరణకు, సుందరీకరణకు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ముందుగా మూసీ బాధితులకు పునరావాసం కల్పించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్షులు హేమ జిల్లోజు, దివ్యంగా కమిటీ చైర్మన్ దర్శనం రమేష్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, నేతలు సుధారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# అలకాపురి సాయి మందిరంలో ఆకట్టుకున్న సత్య హరిశ్చంద్రీయము నాటక ప్రదర్శన

## కళాకారులను సత్కరించిన ఆలయ కమిటి





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅలకాపురి లోని సాయిమందిరంలో సాయి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 5వ తేదీన మంగళవారం ఉదయం సాయి మందిరంలో పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం అన్న సంతర్పన కార్యక్రమం, భజన, పల్లకీ సేవ కార్యక్రమాల అనంతరం సాయంత్రం ఆలయ కమిటి వారి సహాయ సహకారాలతో శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి నిర్వహణలో సత్య హరిశ్చంద్రీయము పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన ఈ నాటకం కొన్ని వందల ప్రదర్శనలు జరిగి అనేక మంది ప్రేక్షకుల మన్ననలు పొందింది. నాటక ప్రదర్శనలో హరిశ్చంద్రుడుగా పులిగడ్డ మంగపతిరావు, చంద్రమతిగా సురభిజ్యోతి, లోహితాస్యుడుగా కుమారి తనుశ్రీ, నక్షత్రకుడుగా బి. నారాయణస్వామి, కాలకాసికుడుగా మల్లాది వెంకటరమణ, కేశవుడుగా సిహెచ్విఆర్కె మూర్తి, జనార్ధనుడుగా యం. రామ్మోహన్రావులు నటించగా, ఎన్.భాస్కర్రావు సంగీతం, మేకప్ వనపల్లి పరమేశ్వర్, సహకారం మల్లాది సాయి హరీష్, లైటింగ్ సౌండ్ సూరిలు అందించి నాటకం ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. నాటక ప్రదర్శన అనంతరం ఆలయ కమిటి ప్రసిడెంట్ విశ్వేశ్వర్రావు మాట్లాడుతూ పద్యనాటకము తెలుగు వారి సొంతమని కొనియాడారు. నాటక రంగాన్ని కాపాడుతున్న కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బాగంగా వీరేంద్ర, కుప్పేశ్వరు రాంప్రసాద్, ఆలయ ప్రధాన పూజారి జయంత్ స్వామి రావులు కళాకారులను గనంగా శాలువాలతో సత్కరించారు.

## దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న

# రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ ఒకటిగా అవతరించింది

## డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేటీఆర్ గత పది సంవత్సరాల మీ దరిద్రమైన పాలన ప్రజలు ఇంకా మరిచిపోలేరు అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాష్ట్రంలో బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని, కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ పదకొండు నెలలవుతున్నా ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదని అనడానికి మీకు నోరెలా వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం హైదరాబాద్ నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఈ హైదరాబాద్ నగరం ఇంతగా అభివృాఎద్ధి చెందడానికి కారణం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది 2004 -2009 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేటీఆర్ ఆదాయం గురించి చెప్తున్నారు గత సంవత్సరం కంటే ఈ జులై సెప్టెంబర్ నెలలో 19500 యూనిట్ల ప్లాట్లు అమ్మడం జరిగిందని తెలిపారు. దాదావుగా గతేడాది కంటే ఏడు శాతం అధికంగా ఆదాయం వచ్చిందని చెప్పారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, రెవిన్యూ రికార్డ్స్ చెప్తున్నాయని అన్నారు. కేటీఆర్ బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని అంటున్నారు హైటెక్స్ లో నేరేడ్కో ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో పెడితే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చి బిల్డర్లకు మనో ధైర్యాన్ని కల్పించి మీకు తోడుగా ఉంటామని మీరు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకి వ్యాపారస్తులకు అందరికి అనుకూలమైన ప్రభుత్వమని అన్నారు. హైడ్రా అనేది స్వచ్ఛమైన హైదరాబాద్ నగరాన్ని అందించడానికి నాళాలు, చెరువులు కబ్జాలు, అక్రమ కట్టడాలు అరికట్టడానికి, ప్రభుత్వ భూములు కాపాడడానికి తీసుకొచ్చిందని అన్నారు. ఈ హైదరాబాద్ నగరం భ్రష్టు పట్టడానికి, చెరువులు నాళాలు కబ్జాలకు, అక్రమ కట్టడాలకు మీ ఎమ్మెల్యేలు మీరే కారణం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఈ పదకొండు నెలల కాలంలో నిర్మాణ రంగం కిందామీదయ్యింది అంటున్నారు. గత పది ఏళ్లలో మీరు తీసుకున్న నిర్ణయాలు కాదా, మున్సిపల్ శాఖ మంత్రిగా మీరు ఇచ్చిన పర్మిషన్ లు కాదా, మీ నాయన ప్రభుత్వ భూములు అమ్మి హైప్ చేసింది మీరు కాదా ఆ తప్పులన్నీ మీరు చేసి కాంగ్రెస్ వల్లే ఇలా అయిపోతుందని చెప్పటానికి బుద్ధి ఉండాలని అన్నారు.

## ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్మోడల్గా మారబోతుంది

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్మోడల్గా మారబో తున్నదని, ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని, ప్రజలు స్వచ్ఛందంగా సమా చారం ఇచ్చి సహకరించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కోరారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో పలు అభివృాఎద్ధి పనులపై మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలి, ఆయా విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అదే విధంగా కార్పొరేషన్ ఆయా డివిజన్లలో సమగ్ర కుటంబ సర్వే నిర్వహణపై అనుసరించే విధివిధానాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 133 డివిజన్లో అన్ని వసతులతో పార్కుల అభివృద్ధి

### రాజ్ జితేంద్రనాథ్



ఆల్వాల్ సర్కిల్ 133, మచ్చబోల్లారం డివిజన్ లోని( జి. పి. ఆర్.) గుమ్మడి పాండు రంగా రెడ్డి ఎంక్లేవ్ లో పార్క్, దాని అభివృాఎద్ధి పనులకు రూపాయలు 12, లక్షల వ్యయం తో బోరవెల్, ప్లాంటేషన్, వాకింగ్ పాత్, పిల్లలకు ఆట పరికరాల ఏర్పాటు, ఇతర పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధి లో ఉన్న కాలనీ లలో ఉన్న పార్కులను అన్ని వసతులతో అభి వృా ఎద్ధి చేసి ఆయా కాలనీ వాసులకు అందుబాటు లోకి తీసుకురావడం జరుగుతుందాన్నాసారు. డివిజన్ అభివృాఎద్ధి కోసం ఇప్పటివరకు మల్కాజ్ గిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు సహయ సహాకారాలతో నిధులను రాబట్టి అభివృాఎద్ధి చెయ్యడం జరిగిందన్నా రు..కార్యకక్రమంలో కాంగ్రెస్ నాయకుకు సురేందర్ రెడ్డి, విష్ణు, దేవా, వెంకటేష్ గౌడ్, నర్సింగ్, వెంకట్ తదితరులు పాసల్గిన్నారు.

## ఆలయ సందర్శనం నిత్య కృత్యం కావాలి

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఎక్కడా లేని సంస్కృాఎతి సంప్రదాయాలకు భారాత దేశం లోనే కనిపిస్తాయని, ఆలయాల వెనుక ఉన్న రహాస్యాలు అలాగే ఆలయ సందర్శనం వెనుక ఉన్న ఆరోగ్య రహాస్యాలు ఎన్నో వున్నాయని, రోజువారీ ఆలయ సందర్శనను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సనత్ నగర్ లో వెలసినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకుని అరుణ్ గురు స్వామి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది.

# హైదరాబాద్ ఏన్యువల్ సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్,హెచ్ఏసికె 2.0.యునైట్స్‌కు విశేష ఆదరణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం సోమాజీగూడలోని ది పార్క్ హోటల్‌లో నిర్వహించిన "హైదరాబాద్ ఏన్యువల్ సైబర్ సెక్యూరిటీ నాలె డ్జ్ సమ్మిట్,హెచ్.ఏ.సి.కె. 2.0. యునైట్స్ ముగింపు కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. ఈ సమ్మిట్ సమావేశం




నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మిట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఆయనను ఘనంగా సత్కరించి,మెమోంటోను అందజేశారు. ఈ సమ్మిట్‌లో ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ టాపిక్స్, సైబర్ థ్రీట్స్ ల్యాండ్‌స్కేప్స్ ఇన్ ఇండియా–ట్రేండ్స్,స్ట్రాటజీస్,అండ్ ఇవోవింగ్ లీగల్ ప్రేమ్ వర్క్‌పై ప్రధానంగా పలువురు ప్రముఖులు,అతిథులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర అదనపు డి.జి.పి. బ్రిజేష్ సింగ్,హెచ్.సి.ఎస్.సి. సెక్రెటరి జనరల్ సి. శేఖర్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర సి.ఐ.డి. డి.జి.పి. శిఖా గోయల్,పెండ్యాల శ్రీకృష్ణ శాస్త్రి,ఐ.బి.ఎం.ఈశ్వర సాయి ప్రసాద్ చుండూరు,నల్సర్ యూనివర్సిటీ ప్రో. ప్రొ.శ్రీకృష్ణ దేవ,ఆర్.బి.ఐ.నుంచి చిన్మయ్‌కుమార్,పిఆర్ఓ ఆర్చ్ సి.ఈ.ఓ. సంతోష్ కావేటి,సి.ఆర్.సి.ఐ.డి.ఎఫ్. డా. ప్రసాద్ పాటిబండ్ల,హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్స్ డి.సి.పి. ధారా కవిత,మనీష్ యాదవ్,భరణికుమార్ ఆరోల్,సినీ యాక్టర్ అడివి సేష్ తదితరులు పాల్గొని తమ విలువైన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.







# హర్షం



దిశ సాలంఖే ,రిషిక కోలారియ ,అంజలి షా.. కామర్స్ మేనేజ్మెంట్ కాలేజీ – తపస్వి గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్స్ అందుకున్నారు.జీవితం లో ఇది గొప్ప విజయమని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం రవీంద్ర భారతిలో జరిగింది.: ముషీరాబాద్ / **రవీంద్ర భారతి మేజర్ న్యూస్**



కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి కాలనీ రోడ్ నంబర్ 1 లో ఫిర్దోస్ నూతనంగా ఏర్పాటు చేసిన 'సెల్ క్లినిక్ హైదరాబాద్' మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, రవీందర్ రెడ్డి, జేశ్వాంత్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, పృథ్వీరాజ్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనతో ప్రతి ఒక్కరికి న్యాయం : కార్పోరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక న్యాయ సర్వేలో పాల్గొని అవకాశాన్ని పొందినట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం సామాజిక సర్వేలో భాగంగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఎల్బీ నగర్ డిసి సేవ ఇస్లావత్, ఏ ఎం హెచ్ ఓ నగేష్ నాయక్, డి ఈ కార్తీక్ మరియు సంబంధిత అధికారులు సర్వేలో పాల్గొని కార్పొరేటర్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించుకునేందుకు కృషి చేయడంలో భాగంగా ఇటువంటి కీలక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి పౌరుడి సంక్షేమం పట్ల తీసుకునే బాధ్యతను సర్వే ప్రతిభంబిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి తమ తమ వివరాలను ఇవ్వాలని కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ లో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటా సర్వే) ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాపా గౌడ్ కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి రంగారావు మాట్లాడుతూ పూర్తి సమాచారం కోసం ఏర్పాటు చేసిన ఈ సర్వే ను ప్రతి కుటుంబ యజమాని పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి గడప గడపకు వెళ్లి సుమారు 55 అంశాలకి వివరాలను సేకరించాలి కావున ఓపికతో సమగ్రంగా నిజాయితీతో తీసుకొని వాళ్లకి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాప గౌడ్, వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే చంపపేట్ డివిజన్లో బుధవారం కొనసాగింది. ఎల్బీనగర్ జోన్, సరూర్నగర్ సర్కిల్ –4 జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సేవ ఈశ్లవత్ ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీలో చేపట్టిన కార్యక్రమము బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మతల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలు

## పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగం పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ రామకృష్ణ వీధిలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 21వ సంవత్సరం వార్షికోత్సవం వేడ కలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి రంగారా వుకు ఆలయ నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మంలో రవికుమార్ దంపతులు నిర్వహించారు. అనంతరము అన్న ప్రసాద కార్యక్రమము జనంపల్లి వురేందర్ రెడ్డి, సునీత దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టిముక్కల భాస్కర రావు, చంద్రకాంత్, దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవికుమార్, కాలనీ అధ్యక్షులు జనంపల్లి వురేందర్ రెడ్డి, కార్యదర్శి రాంచంద్రరావు, తాండవ కృష్ణ, జి ప్రసాద్, ఎస్. శ్రీధర్ రావు, సూర్యనారాయణ, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వంశీ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# గీతం విద్యార్థికి రూ.60 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం

- విజయవంతంగా కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు
- రూ.51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌కు ఎంపికైన ఇద్దరు గీతం విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకా లలో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యం తో విశేష విజయాలను ప్రదర్శిస్తూ, 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాలలోమరోసారి తన సత్తా చాటింది. ఆకట్టుకునే అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం రూ.60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ.51 లక్షల గరిష్ఠ వార్షిక వేతనానికి ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్ లో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా గొప్ప స్థానాన్ని సంపాదించుకుని, రూ.60 లక్షల వార్షిక వేతనాన్ని పొందనుంది. అంతేగాక, తన తోటి విద్యార్థిని కొర్రపాటి సమీనా తో కలిసి మైక్రోసాఫ్ట్ లో రూ.51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఎంపికైంది. ఈ ప్లేస్ మెంట్ సీజన్ లో గీతం విద్యార్థుల విజయం వారి కృషిని మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాలలో కూడా గీతం విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ.22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా,పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు,డెలివరూ ముగ్గురుకి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ.4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి.



కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్ మెంట్ సీజన్ పై స్పందిస్తూ,ఈ ఏడాది మా ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్ , సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉంది. మా విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను,పరిశ్రమ అవసరాలను తీర్చడానికి సంసిద్ధతను నిరంతరం ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన ప్రాంగణ నియామకాల గణాంకాలు విద్యా నైపుణ్యం (అకడమిక్ ఎక్సలెన్స్) పట్ల గీతం అంకితభావాన్ని, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ లో విజయవంతమైన కెరీర్ కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో దాని నిబద్ధతను చాటి చెబుతున్నాయి.

# యాంటీ డ్రగ్స్‌పై అవగాహన





హయత్ నగర్, మేజర్ న్యూస్: "సైబర్ జాగృథ్ దివాస్" సందర్భంగా రాచకొండ కమిషనర్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, నాగోల్ సీఐ సూర్య నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ప్రపంచాన్ని వణికిస్తోందని తెలంగాణ లో సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వ్యవస్థ లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతిరోజు ప్రతికాలనిలో రోజు సైబర్ నేరాలు అంటి డ్రగ్స్ పై అవగాహన ప్రజలకు కల్పిస్తున్నామన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని,విద్యార్థులు నేరాల జోలికి వెళ్లకుండా తమ భవిష్యత్ ను కాపాడుకోవాలన్నారు. సెల్ ఫోన్ ను చదువుకు విజ్ఞానం కొరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ లేదా %ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రతిఒక్కరికి సోషల్ రెస్పాన్సిబిలిటి అవసరమని,డ్రగ్స్ రహిత సైబర్ రహిత సమాజన్ని నిర్మించాలన్నారు.

# వినాయక్ నగర్ డివిజన్‌లో లాంఛనంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం వినాయక్ నగర్ డివిజన్ లో లాంఛనంగా ప్రారంభమైం ది. డివిజన్ లో ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. సమగ్ర సర్వే తొలి రోజు సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆఫీసర్ సత్యలక్ష్మి,ఏఈ, ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాములు, సూపర్వైజర్ సాగర్, అంగన్వాడీ సిబ్బంది శ్రీదేవి, శోభ, ఎస్ హెచ్ జీ లీడర్స్ యశోద, రేణుక, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌కి సన్మానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో 5 ఏళ్లుగా కానిస్టేబుల్ శివ రైటర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల ఆయనకు బదులు కావడంతో బుధవారం పోలీస్ స్టేషన్ లో సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది చివను ఘనంగా సన్మానించారు. బదిలీ పై వెళ్తున్న ఎల్బీనగర్ కానిస్టేబుల్ (రైటర్ )సి.శివ 5 సంవత్సరాలుగా నిబంధతగా విధులు నిర్వహించి మేడిపల్లి పోలీసుస్టేషన్ కు బదిలీ పై వెళ్తుండగా ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్,స్టేషన్ సిబ్బంది శివ కు బుధవారం ఘనంగా సన్మానించారు.

# ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలి : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమగ్ర కుటుంబ సర్వేకు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని, ఇందుకు ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమాన్ని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ సాబేర్ అలి, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో కలిసి బుధవారం 12వ డివిజన్ పరిధిలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే నిర్వహించి, ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక స్థితి, విద్యా స్థాయి, ఉపాధి పరిస్థితులు, రాజకీయ ప్రయోజనం, కుటుంబం ఆర్థిక పరిస్థితిపై సర్వే నిర్వహించనున్నారని తెలిపారు. ఇక సర్వే ద్వారా చేపట్టిన సమగ్ర సమాచారం ఆధారంగా రానున్న రోజుల్లో ప్రభుత్వం పలు పథకాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని అన్నారు. వివిధ పథకాలకు ఎవరు అర్హులో తెలుసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక డివిజన్ నాయకులు, ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టీన సమగ్ర ఇంటింటి సర్వేను బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి నివాసం వద్ద ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ వద్ద నుండి సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ అంశాల వివరాలను ఎన్యుమరేటర్ సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపకమీషనర్ జగన్,జిహెచ్ ఎంసీ అధికారులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ సర్వేలో భాగం కావాలి : శంభీపూర్ క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగం కావాలని శంభీపూర్ క్రిష్ణ పిలుపునిచ్చారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 25వ వార్డు ప్రణీత్ ప్రణవ్ లీఫ్ లో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ, కుల సర్వే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ, కమిషనర్ సత్యనారాయణలు కలిసి ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి వెళ్లి సర్వేకు సంబంధిత వివరాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బాలక్రిష్ణ మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లోని పలు విభాగాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ టౌన్ ప్లానింగ్, హెల్త్, వెటర్నరీ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బందిని ఏ సమయానికి వస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా అంటూ అడుగారూ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలన చేయాలని అడిషనల్ కమీషనర్ అడ్మిన్ నళిని పద్మావతి ని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి ఆలస్యం వచ్చిన వారికి ఏ చర్యలు తీసుకున్నారో నివేదిక పంపాలని అన్ని విభాగాలకు సర్క్యులర్ పంపించడం జరిగిందని, ఇప్పటి వరకుకొన్ని విభాగం నుండి ఎలాంటి నివేదిక పంపలేదని, మేయర్ కు అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి వివరించారు. ఇంఛార్జి సి ఎం అండ్ హెచ్ ఓ ఏ సమయానికి వస్తున్నారు అని సిబ్బందిని అడగడంతో జేసి శానిటేషన్ జోక్యం చేసుకొని ముషీరాబాద్ సర్కిల్ లో ఏ ఎం అండ్ హెచ్ ఓ గా పని చేస్తున్నందున అక్కడ పని పూర్తి చేసుకొని మధ్యాహ్నం వరకు ఇక్కడకు వస్తున్నారని మేయర్ కు తెలిపారు. రావడానికి ఒక సమయం అంటూ లేదా అని ప్రశ్నించడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు హెడ్ ఆఫీసుకు వస్తారని జేసి వేణుగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారు? ఎంత మంది పనిచేస్తున్నారని ఇంఛార్జి అసిస్టెంట్ కంట్రోల్ ముత్యం రాజును మేయర్ అడగడంతో 23 మంది మాత్రమే పని చేస్తున్నారని, కొందరికి ఇతర సర్కిళ్లకు కూడా ఇంఛార్జి బాధ్యతలు ఉన్నట్లు తెలిపారు. అందరూ తమ తమ పరిధిలో పలు ఆకస్మిక తనిఖీ చేయాలని రోజు వారి తనిఖీలు చేయని వారీ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వెటర్నరీ విభాగంలో పరిశీలించారు. కార్యాలయానికి సిబ్బంది సకాలంలో హాజరు అవుతున్నారా అంటూ ప్రశ్నించడంతో సిబ్బంది కార్యాలయానికి తొందరగానే వస్తున్నామంటూ చెప్పడం అందరూ సకాలంలో హాజరు కావలెనని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఇంతకు ముందు కూడా రెండు సార్లు అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని, ఆయా విభాగాల సిబ్బంది ఉదయం 10:30 వరకు రావాలని, గ్రేస్ టైం మరో 10 నిమిషాలు ఉంటుందని, 10:40 నిమిషాల వరకు ఆఫీస్ కు రాని సిబ్బందికి ఒక మాసంలో మూడు రోజు లు ఆలస్యంగా హాజరు కు ఒక క్యాజువల్ లీవ్ కట్ చేయడం జరుగుతుందని, క్యాజువల్ లీవ్ లేనట్లైతే ఈ.ఎల్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల నివేదిక అందజేయాలని జీహెచ్ఎంసిలోని అన్ని విభాగాలకు మేయర్ ఆదేశాలు జారీచేసినట్లు మేయర్ తెలిపారు. మేయర్ వెంట అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి ఉన్నారు.

# కుల గణన సర్వే

## ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే(కులగణన)నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కాలనీ సీసాలబస్తి నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉప కమిషనర్ సుజాత,కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,శ్రీశైలం యాదవ్,యాదాశంకర్,బైర శంకర్,విజయలక్ష్మి,వాణి,రాము,వీక్కీ,కిరణ్ మరియు పలువురు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి విస్తృాఎతంగా పర్యటించారు. విష్ణుపురి భజరంగ్ స్టోర్ నుండి వందేమాతరం లైబ్రరీ మీదుగా రాజీవ్ గాంధీ నగర్ వరకు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. బాక్స్ డ్రైన్ పూర్తి అయిన వరకు, రోడ్డును పునరుద్ధరించక పోవడంతో కార్పొరేటర్ మండిపడ్డారు. వెంటనే జెసిబితో చదును చేసి, రోడ్డు వేయాలని ఆయన, అధికారులను ఆదేశించారు. తదనంతరం రాజీవ్ గాంధీ నగర్ లో కార్పొరేటర్ పర్యటించారు. చెత్త సేకరణ పట్ల మరింత శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. గ్రీన్ వేస్ట్ ఎప్పటికప్పుడు తొలగించి, చెట్ల కొమ్మల్ని ట్రిమ్ చేయాలని ఆయన హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్యాచ్ వర్క్, స్ట్రీట్ లైట్స్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్, అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ



నవీన్, ఎలక్ట్రికల్ ఏ.ఈ వెంకటేష్, ఏ.ఈ శ్రీనివాస్, హార్టికల్చర్ సూపర్ వైజర్ లు రాజు, వెంకటేష్, రమేష్, ఎస్ ఎఫ్ఏ గిరి, ప్రదీప్, మహేందర్,చారీ, రవి, నాని,సంతోష్, గిరి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

## టీఆర్‌టీ క్వాటర్స్‌లో ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రభుత్వం తాజాగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే వల్ల ప్రజలకు మేలు చేకూరితేనే మంచిదని, ప్రజల్లో ఉన్న అపోహలను ప్రభుత్వం నివృత్తి చేయాల్సి ఉందని స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం సీతాఫలమండిలోని టీ.ఆర్.టి. క్వార్టర్స్‌లో లాంచనంగా ప్రారంభించారు. అంతకు ముందు సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్వే నిర్వహణ తీరుతెన్నులపై జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సుభాష్ రావు నేతృత్వంలోని అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని స్పష్టం చేశారు. సర్వే బృందాలు ప్రతి కుటుంబాన్ని సందర్శించాలని ఆయన సూచించారు. కార్పొరేటర్‌లు డాక్టర్ సామల హేమ, రాసురి సునీత రమేష్, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, అధికారులు, నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వే కార్యక్రమంలో భాగంగా టీ.ఆర్.టి. క్వార్టర్స్‌లోని వివిధ నివాసాలను పద్మారావు గౌడ్, కార్పొరేటర్‌లు, అధికారులు సందర్శించి పౌరులకు అవగాహన కల్పించారు.

# ఇంటింటి సర్వే కోసం ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇవ్వాలి

## • పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ • కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కులగణన సర్వే పూర్తి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం కూకట్ పల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో అధికారులు సర్వే చేపట్టారు. తొలిరోజు అధికారులు పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వారి ఇంటికి స్టిక్కర్ అంటించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కులగణన చేపట్టిందని, బడుగు,బలహీన వర్గాలు, వెనుకబడిన





కులాల జాబితాను సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని అన్నారు. అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా కులగణన చేస్తున్న అధికారులకు సహకరించి నిజాలు మాత్రమే చెప్పాలని, అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.



మూసాపేట్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ఆయనకు పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారుల సమన్వయంతో అభివృద్ధి ఆగమాగం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, గణేష్ నగర్ కాలనీ ఫేస్ - 1 కాలనీలో బుధవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానికులతో కలిసి పాదయాత్ర చేస్తూ జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, హెచ్ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్ బి శాఖల అధికారుల మధ్యన సమన్వయం లేక

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**

అభివృద్ధి పేరిట స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకుని, అక్కడి పరిస్థితులను పరిశీలించి స్థానిక ప్రజలు అనుభవిస్తున్న నరకం తీరు పై అధికారుల మీద తీవ్రస్థాయిలో మండిపడుతూ రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధిలో భాగంగా పరిసర కాలనీలకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ పైపులను ఎక్కడికక్కడ కట్ చేయడంతో కాలనీల రోడ్లు మురికి కుంటలుగా తయారయ్యాయని త్రాగునీరు కలుషితమవుతున్నాయని తెలిపారు. పరిసర కాలనీల కనెక్టింగ్ రోడ్లన్నీ గుట్టలుగా ఉన్నాయని, పైకి రాళ్లు తేలి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు జరిగి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి త్వరలో అధికారులు ఇక్కడి సమస్య పరిష్కరించకపోతే పరిసర కాలనీవాసులు అందరం కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేస్తామని సంబంధిత శాఖ ల అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ, సతీష్ చంద్, సుధాకర్, రమేష్, మురళీధర్, ఘన చారి, రఘుపతి, శ్రీధర్ రెడ్డి అప్పలరాజు పాల్గొన్నారు.

## సుంకిశాల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలకు జలమండలి వివరణ

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): 1. సుంకిశాల నుండి హైదరాబాద్ నగరానికి నీళ్లు తీసుకురావడానికి కట్టిన ప్రాజెక్టు ఇన్ టెక్ వెల్ కుంగుబాటుకు గురి అయితే మేము మాట్లాడాము కాళేశ్వరం పిల్లర్లు కుంగితే మీరు కమిషన్ వేశారు కదా. సుంకిశాల కాంట్రాక్టు సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని విచారణ కమిటీ చెప్పినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు ? వివరణ: సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిన ఘటనపై జలమండలి విచారణ కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ సమర్పించిన నివేదికలో.. వర్షాకాలానికి ముందు, నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయకపోవడంతో నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మరియు సాంకేతిక నిపుణుల కమిటీ ద్వారా సమగ్ర విచారణకు సిఫార్సు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలమేరకు రాష్ట్ర విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డిపార్ట్ మెంట్.. ఇదే ఘటన మీద విచారణ చేపట్టింది. విచారణ పూర్తి అయిన తర్వాత.. సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట. ఇది మరొక కుంభకోణం. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు మేము రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశాం. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5, 500 కోట్లకు పెంచారు. ఈ ప్రాజెక్ట్ ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వివరణ: హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పునరుజ్జీవానికి.. మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి గోదావరి ఫేజ్-2 పథకం రూపకల్పన చేశారు. 15 టీఎంసీల నీటిని తరలించేందుకు మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3600 ఎంఎం దయా పైపులైన్ నిర్మాణం. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు 2400 ఎంఎం దయా క్లియర్ వాటర్ పైప్ లైన్ నిర్మాణం. ఇది 3000 ఎంఎం దయా రింగ్ మెయిన్ కు అనుసంధానమై ఉంటుంది. మూసీ పునరుజ్జీవం కోసం ఘన్ పూర్ నుంచి ఉస్మాన్ సాగర్ వరకు 2200 ఎంఎం దయా పైపు లైన్ నిర్మాణం. దీని ద్వారా 5 టీఎంసీల నీరు తరలించవచ్చు. దీంతో పాటు కొల్లూరు నుంచి కండ్లకోయ వరకు ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న శామీర్ పేట్, కిష్టారెడ్డిపేట్, గంధిగూడెం, బౌరంపేట్, దుండిగల్, శంభీపూర్, గౌడవెల్లి సరస్సులను నింపనున్నారు. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు, మూసీ నది పునరుజ్జీవంతో పాటు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లను నింపడానికి 5 టీఎంసీల నీరు కావాలి. ఇదే కాకుండా.. ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న 7 సరస్సులను నింపడంతో పాటు వాటి నీటి స్థాయిల్ని కాపాడటం. దీనికోసం టెండర్ జారీ ప్రక్రియ జరుగుతోంది. రూ.1100 కోట్లతో కొండ పోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు జలమండలి ఇప్పటి వరకు అంచనాలు రూపొందించలేదు. 3. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారు. వివరణ: రూ.1100 కోట్లతో కొండ పోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు జలమండలి ఇప్పటి వరకు అంచనాలు రూపొందించలేదు.



## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రధాన కార్యదర్శి (ఆఫీస్ ఇంచార్జ్) గా నియమితులయ్యారు. హైటెక్ సిటీ పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు బొల్లి కృష్ణ హరి మాట్లాడుతూ 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన గంజి శ్రీనివాస్ ఎన్నో పదవి బాధ్యతలు స్వీకరించి కుల సమాజానికి ఎంతో మేలు చేశారు. అనేక కార్యక్రమాలు నిర్వహించి సంఘ సేవకుడు గా గుర్తింపు ఉన్నది. అంతే కాకుండా హైదరాబాద్ లో నివసిస్తూ అతితక్కువ సమయంలో 2018 సంవత్సరంలో హైటెక్ సిటీ పద్మశాలి సంఘాన్ని స్థాపించి అనేక సంఘ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఆఫీస్ ఇంచార్జ్) గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గంజి శ్రీనివాస్ కి హైటెక్ సిటీ పద్మశాలి సంఘం తరవున శుభాకాంక్షలు తెలుపుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మేరువ సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు పందాల నరసింహులు, ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్, సిలివేరి మహేష్, పాలాది ప్రభాకర్, ఆంజనేయులు, కార్యదర్శి గద్దె శ్రీనివాస్, శివ, మల్లేష్, మునిందర్,న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, మహిళా కమిటీ సభ్యులు శ్రీదేవి, విజయలక్ష్మి, శోభ, రాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో డివైడర్‌ను ఢీకొట్టిన కారు

**ఒకరికి తీవ్ర గాయాలు..పరారీలో డ్రైవర్**



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్లో కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి మెట్రో పిల్లర్ను ఢీ కొట్టి.. డివైడర్ పైకి దూసు కువెళ్లింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ దగ్గర ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## బాలల హక్కులు పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో బుధవారం టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త బాలల హక్కులు పరిరక్షణ పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఎదగడానికి వారికి హక్కులు ఎంతో ముఖ్యమైనవి అని చదువు,స్వేచ్ఛ,భావ వ్యక్తీకరణ హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాల మూలంగా యువత భవిష్యత్ అంధకారం అవుతుందని, అందరం కలిసి యువతను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేవ అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వారణాసిలో నాటక ప్రదర్శన



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వారణాసి లో హరిశ్చంద్ర ఘాట్ నందు కార్తీక మాసం మొదటి రోజు, ఎ ఎ టి ఎమ్ (అవేర్నెస్ అసోసియేషన్ ఫర్ థియేటర్ మ్యూజిక్), వ్యవస్థాపక అధ్యక్షులు డా. నామా చంద్రబాబు నాయుడు నిర్వహణలో సత్యహరి శ్చంద్ర నాటకం నుండి వారణాసిఘట్టం ప్రదర్శితమైనది. హరి శ్చంద్రుడినిగా అన్నం రామాంజనేయులు, చంద్రమతిగా సాయిలక్ష్మి చాగంటి, నక్షత్రకునిగా జి. మనిపా ల్ రెడ్డి,లోహితునిగా బేబీ స్నేహ నటించి నాటకాన్ని అద్భుతం రక్తికట్టించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు. టి. వీరబ్రహ్మం సహకారం అందించారు. నిర్వహణ సీనియర్ కళాకారులు వల్లూరు శ్రీహరి రావు. నాటక నిర్వాహకులు శృంగేరి జగద్గురువులు, పీఠాధిపతులు,గజల్ శ్రీనివాస్ గారు కళాకారులను ఘనంగా సత్కరించారు.



కాప్రా,మేజర్ న్యూస్..సామాజిక,ఆర్థిక,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే కు ప్రజలందరు తమ పూర్తి సమాచారాన్ని అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్న పత్రాలను విడుదల చేసి ఎన్యుమరేటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఉపకమీషనర్ జగన్,సర్కిల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను బుధవారం కాప్రా డివిజన్ పరిధి వల్లార్ నగర్ లోని స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి నివాసం వద్ద అధికారికంగా డిప్యూటీ కమీషనర్ జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ వద్ద నుండి సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ అంశాల వివరాలను ఎన్యుమరేటర్ సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపకమీషనర్ జగన్, ఏఎంసి ఆనంద్, జిహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## వంటగది సౌకర్యాన్ని మరింత గొప్పగా మార్చడంలో భాగంగా

# నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండర్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్రాంప్టన్ గ్రీవన్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సాంకేతిక పురోగతి వినియోగ దారుల సంతృప్తి పట్ల దాని దీర్ఘకాల నిబద్ధతకు ప్రసిద్ధిచె ందింది. ఇప్పుడు దాని వంటగది ఉపకరణాల పోర్ట్‌ఫోలియోకు సరికొత్త జోడింపును నిగెల్లాప్రో 500 మిక్సర్ గ్రైండర్ ప్రవేశపెట్టింది. ఆధునిక రూపాన్ని ప్రాక్టికాలిటీతో నైపుణ్యంగా కలపడం ద్వారా వంట అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన క్రాంప్టన్ నిగెల్లాప్రో ఏ ఇంటికి అయినా అవసరమైనదిగా ఉంటుంది. ఇది మీ అన్ని పాక అవసరాలను తీరుస్తుంది. సామర్థ్యం, సౌలభ్యాన్ని దృష్టిలోఉంచుకుని తయారు చేయబడింది. దాని శక్తివంతమైన 500 పవర్ ట్రాన్స్‌మోటార్‌తో ఇది వేగవంతమైన గ్రైండింగ్, బ్లెండింగ్‌ను అందిస్తుంది. ఇది మీ రోజువారీ వంట రొటీన్‌లో విలువైన సమయాన్ని ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది. దాని శక్తివంతమైన వంట సామర్థ్యంతో క్రాంప్టన్ నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండర్ మీ వంట పనులను సులభతరం చేయడానికి రూపొందించబడింది. ఈ బహుళార్ధసాధక గ్రైండర్ పదార్థాలను మిక్స్ చేయడం, గ్రైండింగ్ చేయడం, నిల్వ చేయడం, తీసుకువెళ్లడం కోసం వివిధ రకాల జార్లతో సామర్థ్యం, సౌలభ్యాన్ని అందిస్తుంది. తద్వారా విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది. నిగెల్లా ప్రోమీ వంట ప్రాజెక్ట్‌లకు నమ్మకమైన భాగస్వామి ఎందుకంటే దాని నిరంతర 30–నిమిషాల గ్రౌండింగ్ సామర్థ్యం, ఇది చాలా డిమాండ్ ఉన్న వంటకాలకు కూడా సజావుగా పనిచేస్తుందని హామీ ఇస్తుంది. మీరు ఉదయం సమయంలో స్మూతీని బ్లెండ్ చేస్తున్న బేబీ ఫుడ్‌ను తయారు చేసినా లేదా రుచికరమైన చట్నీలను తయారు చేసిన నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండ ర్ మీ జీవనశైలిని మెరుగుపరుస్తుంది. గరిష్ట సామర్థ్యం సౌలభ్యంకోసం రూపొందించబడిన ఈమిక్సర్ గ్రైండర్, మీ అన్ని పాక అవసరాలను తీర్చే ప్రత్యేకమైన గ్రైండ్, బ్లెండ్, స్టోర్ క్యారీ జార్లను కలిగి ఉంది. అంతేకాకుండా దాని శక్తివంతమైన 500 పవర్ ట్రాన్స్‌మోటర్‌తో ఈ మిక్సర్ గ్రైండర్ వేగవంతమైన గ్రైండింగ్, బ్లెండింగ్‌ను నిర్ధారిస్తుంది. కఠినమైన పదార్థాలను సులువుగా గ్రైండింగ్ చేసేటప్పుడు విలువైన సమయాన్ని ఆదాచేయడంలో మీకు సహాయపడుతుంది. నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండర్ మంచును బ్లెండ్ చేయడం నుండి సున్నితమైన పదార్థాలను ఉత్తమంగా గ్రైండ్ చేయడం వరకు కఠినమైన పనులను నిర్వహిస్తూ మీ పాక అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. గ్రైండ్, బ్లెండ్, స్టోర్ క్యారీజార్లు: నిగెల్లాప్రో ప్రత్యేకంగా రూపొందించిన ఇన్వర్టెడ్ పిజార్లను కవర్ మూతలు, సిప్పర్ క్యాప్‌లతో కలిగి ఉంది, ఇది గ్రైండింగ్ స్టోరేజ్‌కు మృదువైన మార్పును అనుమతిస్తుంది. ప్రయాణంలో సౌలభ్యాన్ని కూడా అనుమతిస్తుంది. నిరంతర సజావు గ్రైండింగ్: 30 నిమిషాల నిరంతర గ్రైండింగ్‌ను ఆస్వాదించండి. తరచుగా అంతరాయాలు లేకుండా పెద్ద పరిమాణాలకు ఇదిసరైనది. సమర్థవంతంగా రూపొందించబడింది. పెద్దనాబ్ ఐఐను ఆపరేట్ చేయడం సులభం, ఇది ఇంట్లోని ప్రతిఒక్కరికీ వినియోగదారు–స్నేహ పూర్వక అనుభవాన్ని అందిస్తుంది. వె ం ర ం గ్నై న వాయు పస్రరణ, సౌందర్యం, వినూత్నమైన తేనె గూడు వెంట్లు సమర్థవంతమైన ఆపరేషన్ కోసనం గాలి ప్రవాహాన్ని మెరుగుపరచడమే కాకుండా మీ వంటగది అలంకరణకు ఆధునిక స్పర్శను కూడా జోడిస్తాయి. క్లీనింగ్, వాడుకలో సౌలభ్యం, పారదర్శక జార్లు మీ బ్లెండింగ్ అనుగుణ్యతను పర్యవేక్షించడానికి మిమ్మల్ని అనుమతిస్తాయి, మీరుకోరుకున్న ఆకృతిని సాధించడం గతంలో కంటే సులభతరం చేస్తుంది. నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండర్‌తో క్రాంప్టన్ రోజువారీ వంట అనుభవాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉంది. శక్తి, సౌలభ్యం, శైలియొక్క ఖచ్చితమైన సమతుల్యతను అందిస్తుంది. కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఉత్పత్తి గురించి మాట్లాడుతూమిస్టర్ కేతన్‌చౌదరి, హెడ్, స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఇలా అన్నారు, నిగెల్లాప్రోమిక్సర్ గ్రైండర్‌ను ప్రారంభించడంతో, మా కస్టమర్ల కోసం వంటగదిలో సౌలభ్యాన్ని పునర్నిర్వచించటానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఈ వినూత్న ఉత్పత్తి వంట అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, వినియోగదారులకు పోషకమైన స్మూతీస్ నుండి రుచికరమైన చట్నీల వరకు వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది నేటి బిజీ జీవనశైలి యొక్క అభివృద్ధి, చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. గ్రైండ్, బ్లెండ్, స్టోర్ క్యారీ జార్లతో సహా శక్తివంతమైన 500 పవర్‌ట్రాన్‌మోటార్, అధునాతన మోటార్ వెంట్–ఎక్స్‌టెక్నాలజీతో కూడిన దాని ప్రత్యేక ఫీచర్లు భోజన తయారీని సమర్థవంతంగా, ఆనందించేలా చేస్తాయి. శక్తివంతమైన 500 పవర్‌ట్రాన్‌మోటార్, అధునాతన మోటార్‌వెంట్– సాంకేతికతతో అమర్చబడి నిగెల్లాప్రో సరైన పనితీరు, దీర్ఘకాలమన్నికను నిర్ధారిస్తుంది. మీరు బిజీగా ఉన్న ప్రొఫెషనల్ అయినా లేదా వంటల ఔత్సాహికులైనా ఈమిక్సర్ గ్రైండర్ అనేది అన్ని వంట అవసరాలను తీర్చే ఒక అనివార్య సాధనం. ఇది జీవితాన్ని సులభతరం చేసే నాణ్యమైన ఉపకరణాలను అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. నిగెల్లాప్రో దాని తుప్పు, లీక్‌ప్రూఫ్‌స్టెయిన్‌లెస్ జార్ల కారణంగా భారతీయ గృహాలలో బ్లెండింగ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగాఉంది. ఉత్పత్తి ధర 3500 అన్ని అధీకృత క్రాంప్టనిటైల్స్‌లాజానాలు అలాగే అగ్ర ఇ–కామర్స్‌లైట్ల నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ అత్యాధునిక ఆవిష్కరణ జీవితాన్ని సులభతరం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. భోజనాన్ని ఆరోగ్యవంతంగా చేయడమే కాకుండా ఉదయం పూట వేగవంతమైన తయారీని సులభతరం చేస్తుంది.

**క్రాంప్టన్ గురించి:** 85 సంవత్సరాలకు పైగా గల బ్రాండ్ వారసత్వంతో, క్రాంప్టన్‌గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ ఫ్యాన్లు, రెసిడెన్షియల్ పంపుల విభాగంలో భారతదేశ మార్కెట్ లీడర్ ఐగా తనస్థానాన్ని సుస్థిరం చేసుకుంది. సంవత్సరాలుగా సంస్థ ఆధునిక వినియోగదారులకు అందించే వినూత్న ఉత్పత్తుల శ్రేణిని ఉత్పత్తి చేయడానికి నిరంతరం కృషి చేసింది, ఇందులో అత్యుత్తమ నాణ్యత, అధిక–పనితీరుగల ఫ్యాన్లు, పంపులు, లైటింగ్ సొల్యూషన్లు, వాటర్ హీ టర్ల వంటి ఇతర వర్గాల శ్రేణి ఉన్నాయి. ఎయిర్ కూలర్లు, మిక్సర్ గ్రైండర్లు, ఎయిర్ ఫ్రయ్యర్లు, ఎలక్ట్రిక్ కెటి ల్స్ వంటి చిన్న వంటగది ఉపకరణాలు. అలాగే ఐరన్లు, అంతర్నిర్మిత వంటగది ఉపకరణాలు వంటి ఇతర గృహోపకరణాలు. కంపెనీ బ్రాండ్, ఇన్నోవేషన్లలో పెట్టుబడి పెట్టింది. వినియోగదారుల అవసరాలను బాగా అర్థం చేసుకోవడం' తీర్చడం మాత్రమే కాకుండా ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కూడా నహాయపడుతుంది. వినియోగదారువ్యాపారంతనవినియోగదారులకు విస్తృతసేవా నెట్‌వర్క్ బలమైన అమ్మకాల తర్వాత సేవను అందిస్తూ దేశవ్యాప్తంగా బలమైన డీలర్ బేస్ ద్వారా బాగా స్థిరపడిన వ్యవస్థీకృత పంపిణీ నెట్ వర్క్‌ను కలిగి ఉంది.

సంస్థయొక్క సుస్థిరమైన దృష్టి డ్రైవ్‌శక్తి–సమర్థవంతమైన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సహాయపడింది. ఈప్రయత్నాలు అనేక గుర్తింపులు అవార్డులను కూడా పొందాయి. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ, పవర్ మినిస్ట్రీ ద్వారా ఇది మూడు ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్స్యూమర్ అవార్డ్స్‌తో సత్కరించింది. ఇటీవలి అవార్డును గౌరవనీయ భారత రాష్ట్రపతి ప్రదానం చేశారు. 2023 సంవత్సరంలో కంపెనీ స్టోరేజ్ వాటర్ హీటర్ కోసం ద్రౌపదిముర్ము. 2019లో బ్రాండ్‌కు కూడా రెండు విభాగాలలో అవార్డును గెలుచుకుంది: సీలింగ్ ఫ్యాన్స్, బల్బులు. అదనంగా, ఇది డెలాయిట్‌ప్రైవేట్ ద్వారా 2022లో భారతదేశ అత్యుత్తమ నిర్వహణ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందింది. డన్‌బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాచే భారతదేశం యొక్క టాప్ 500 కంపెనీల 2022'లోజాబితా చేయబడింది. మరియుకాంతర్విడుదలచేసిన 2020లో అత్యంత విలువైన భారతీయ బ్రాండ్ల జాబితాలో బ్రాండ్ టాప్ 75లో కూడా కంపెనీ ఫీచర్ చేయబడింది. కన్స్యూమర్ ఎలక్ట్రికల్ విభాగంలో హెరాల్డ్‌గ్లోబల్ ఆసియా ద్వారా క్రాంప్టన్ 2021 దశాబ్దపు బ్రాండ్‌గా కూడా గుర్తించబడింది.

## ఆశా వర్కర్ల కార్యాలయానికి కుర్చీలు, టేబుల్స్ బహుకరించిన జగదీష్ గౌడ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో ఆశా వర్కర్ల కు చెందిన కార్యాలయానికి బుధవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ కుర్చీలు, టేబుల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనునిత్యం గర్భిణీలకు, కాలనీ ప్రజలకు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస సదుపాయాలు లేక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వీరి సమస్యలు తెలుసుకున్న వెంటనే స్పందించి, తన స్వంత డబ్బులతో కార్యాలయంలో కూర్చోవటానికి కుర్చీలు, టేబుల్స్ ఏర్పాటు చేశానన్నారు. తమ ఇబ్బందులు గుర్తించి ఫర్నిచర్ అందించేసిన మాజీ కార్పొరేటర్ జగధీష్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధి అవకాశాలు మెరుగు



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. యువత తమలోని స్కిల్స్ ను అభివృఎద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్మెంట్ స్నాతకోత్సవం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కమతం శ్రీనివాస్, తపస్య విద్య సంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. మానవ విలువతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి... విద్య సంస్థలు కృఎషి చేయాలని ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్ , ఇంజనీరింగ్ కోర్సులలో చేర్చేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని... కానీ కామర్స్ కోర్స్ లలో ప్లేస్ మెంట్ లు అధికంగా ఉంటాయని గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా పట్టబద్రులైన 800 వందల మంది విద్యార్థులకు పట్టాలను బాలకిష్టా రెడ్డి అందజేశారు. నాయకత్వ లక్షణాలను విద్యార్థులు అలవార్చుకోవడంతో పాటు... దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నేటి యువత పాటు పడాలని కోరారు. అతి తక్కువ కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తపస్య కళాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు... ఎక్కువ మందిని గ్రాడ్యుయేట్ లను తీర్చిదిద్దిన ఘనత తమదే అన్నారు.

## సామాజిక, ఆర్థిక ,కుల గణన సర్వేను స్వాగతిస్తున్నాం :జనసమితి నేత నరసయ్య




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక కుల గణన సర్వేను తెలంగాణ జన సమితి స్వాగతిస్తుందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య పేర్కొన్నారు. బుధవారం అడ్మిట్ డివిజన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వే ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జనాభాతో పాటు ఆయా వర్గాల ఆర్థిక అసమానతల డాటా కూడా తెలియ ఉన్నదని తెలిపారు. ఈ సర్వే ద్వారా ఏఏ వర్గాల ప్రజలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారో ఆ వర్గాలకు చేయూతనిచ్చే విధంగా సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. బీసీల జనాభాకు తగ్గట్టుగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం ఈ సర్వే కొలమానంగా రానున్నదని నరసయ్య తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్వేకు సహకరించి తమ తమ కులాలను సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలియపరచాలని సూచించారు. ఈ సర్వేలో వెల్లడించిన వివరాలు గోప్యంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ నగర ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధి చక్రిపురం కాలనీ రోడ్ నెంబర్ 1లో 150మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ స్వరూప,వర్క్ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్,చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి,కాలనీ ప్రతినిధులు కొండారెడ్డి,మాన్ సింగ్,గంగిరెడ్డి, యాకయ్య,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన అనారోగ్యాల ఆర్థిక భారాన్ని ఎదుర్కొని కుటుంబాలను బలోపేతం చేయడం కోసం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో క్యాన్సర్ రేట్లు క్రమంగా పెరుగుతుండటంతో, ప్రతి 9 మంది వ్యక్తులలో 1 వ్యక్తి తమ జీవితకాలంలో క్యాన్సర్ నిర్ధారణను ఎదుర్కొనే అవకాశం ఉంది, దేశంలో నిరంతరం పెరుగుతున్న క్యాన్సర్ రేట్ల కారణంగా కుటుంబాలపై ఆర్థిక భారం గతంలో కంటే ఎక్కువగా ఉంది. క్యాన్సర్ చికిత్స అత్యంత ఖరీదైన వైద్య పరిస్థితులలో ఒకటి కాబట్టి, రోగనిర్ధారణను స్వీకరించడం వలన మానసిక క్షోభతో పాటు గణనీయమైన ఆర్థిక ఇబ్బందులు కూడా కలుగుతాయి. ఈ ఖర్చుల కోసం కుటుంబాలు తరచుగా సిద్ధంగా ఉండవు, ఇది పొదుపును హరించడమే కాకుండా ఖరీదైన మరియు సుదీర్ఘమైన చికిత్సల కలయిక కారణంగా ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. విషయాలను మరింత సవాలుగా మార్చడానికి, భారతదేశంలో దాదావు 85శాతం ఊపిరితిత్తులు మరియు గర్భాశయ క్యాన్సర్ కేసులు అడ్వాన్స్ దశలలో కనుగొనబడ్డాయి, దీనికి సాధారణంగా సుదీర్ఘమైన మరియు ఖరీదైన చికిత్స అవసరమవుతుంది. ఇది పరిస్థితిని మరింత సవాలుగా మారుస్తుంది. ఇది ఊహించని పరిస్థితులకు సిద్ధం చేసే ఆర్థిక ప్రణాళిక యొక్క తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఈ వాస్తవాన్ని దృూఎష్టిలో ఉంచుకుని రూపొందించిన ఫ్యూచర్ జెనరాలి లైఫ్టైమ్ పార్టనర్ ప్లాన్ ద్వారా సంప్రదాయ జీవిత బీమా కంటే సమగ్రమైన ఆర్థిక భద్రతా వలయాన్ని అందిస్తోంది. ఊహించని పరిస్థితుల్లో మీ కుటుంబ భవిష్యత్తును రక్షించడంతోపాటు, ఈ వ్యక్తి, నాన్-లింక్డ్, పార్టిసిపేటింగ్ (లాభాలతో), పొదుపు జీవిత బీమా పథకం మీ పిల్లల చదువు వంటి జీవిత సాధారణ ఖర్చులను కవర్ చేయడానికి స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది, కుటుంబ సెలవులు, మరియు పదవీ విరమణ తర్వాత అవసరమైన ఆదాయం. 100 ఏళ్ల వరకు కవరేజీని మరియు నగదు బోనస్ల అవకాశాన్ని అందించడం ద్వారా పాలసీదారులు సురక్షితంగా బలమైన ఆర్థిక భవిష్యత్తును సృూ ఎష్టించుకోవచ్చని ఈ ప్లాన్ హామీ ఇస్తుంది. క్యాన్సర్ వంటి క్లిష్టమైన అనారోగ్యాలకు సంబంధించిన అధిక ఖర్చులను తగ్గించడానికి ప్లాన్ ప్రయోజనాలను ఉపయోగించవచ్చు. దీని వలన పొందే ఆదాయం వైద్య ఖర్చుల కోసం జీవిత పొదుపును తరిగిపోకుండా ఉంచుతుంది మరియు అత్యవసర పరిస్థితుల్లో కూడా కుటుంబాలు వారి ఆర్థిక డిమాండ్లను సంతృూఎప్తి పరచడానికి వీలు కల్పిస్తుంది. సంభావ్య ద్రవ్య బోనస్లు ఒక భద్రతా వలయాన్ని అందిస్తాయి, దీర్ఘకాల చికిత్స సమయంలో వచ్చే ఊహించని వైద్య ఖర్చులను కవర్ చేయడంలో సహాయపడతాయి. దీర్ఘకాల చికిత్సతో ఉత్పన్నమయ్యే ఊహించని ఆరోగ్య సంరక్షణ ఖర్చులకు మద్దతు ఇస్తుంది. పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులను చురుగ్గా పరిష్కరించడం ద్వారా, ఫ్యూచర్ జెనరాలి లైఫ్టైమ్ పార్ట్నర్ ప్లాన్ వ్యక్తులు ఆర్థిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అధికారం ఇస్తుంది, జీవితంలో ఎదురయ్యే ఏవైనా సవాళ్లకు వారు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇస్తుంది.కేవలం బీమా పాలసీగా మాత్రమే కాకుండా, ఫ్యూచర్ జెనరాలి లైఫ్టైమ్ పార్టనర్ ప్లాన్ అనేది కుటుంబ ఆర్థిక భద్రతను కాపాడటంలో మరియు సవాలు సమయాల్లో సౌకర్యాన్ని అందించడంలో తగిన శక్తినిస్తుంది. కుటుంబాలు ఈ వ్యూహం క్రింద రక్షించబడడమే కాకుండా, జీవితంలోని అత్యంత క్లిష్ట సవాళ్లను ఆత్మవిశ్వాసంతో మరియు స్థితిస్థాపకంగా ఎదుర్కోవడానికి వారు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇస్తుంది అంతే కాకుండా వారికి అవసరమైన సాధనాలు కూడా అందించబడతాయి.

# విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కాప్రా,మేజర్ న్యూస్..విధ్యుత్ మరమ్మత్తుల కారణంగా గురువారం 11కెవి బిఎస్ఎన్ఎల్ ఫీడర్ పరిధిలోని పలు కాలనీలలో సరఫరా ను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ చెతన్య కళశాల,బిజేపి సత్తిరెడ్డి విధి,ప్రభుత్వ పాఠశాల ప్రాంతం,మహేష్ నగర్,ఆర్ఎన్ఆర్ రెసిడెన్షియల్,కాప్ర జిహెచ్ ఎంసీ సర్కిల్ కార్యాలయం,ఆయప్ప స్వామి దేవాలయం ప్రక్క విధి,సౌత్ కమలానగర్ ప్రాంతాలలో సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎఎస్ రావునగర్ ఆపరేషన్ ఎఈ గంగా భవాని తెలిపారు.

# వికాసం



ది న్యూరో సైన్స్ అఫ్ థింకింగ్ అంశంపై శిరీష్ కౌతాల్ త్యాగరాయ గానసభలో అవగాహన సదస్సు నిర్వహించారు.గొప్పగా ఏదగడమెలా ? పై వ్యక్తిత్వ వికాసం టిప్స్ వివరించారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## అబ్బురపరిచిన జాగృతి కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని జాగృూఎతి కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం కింగ్ కోఠి లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఓయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, కళాశాల చైర్మన్ ఓ శ్రీనివాసరెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు వినోదం వైపు కాకుండా విజ్ఞానం వైపు అడుగు లేయాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ.. తమ కళాశాల నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులను సాంస్కృూఎతిక, క్రీడా అంశాల్లో సైతం తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గత ఏడాది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు , వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఇరువురు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృూఎతిక, కళా ప్రదర్శనలు అందరినీ అబ్బురపరిచాయి. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోసెఫిన్ రెడ్డి, శశికిరణ్ రెడ్డి, నీతారెడ్డి, మధుసూదన్, సంతోష్ రెడ్డి ,మేఘ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మూసాపేట డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణను శుభాకాంక్షలు

## సీపీఐ నాయకులు కృష్ణ, మనోచారి..

బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యత చేపట్టిన వంశీకృూఎష్ణ ను బుధవారం కూకట్ పల్లి సిపిఐ కార్యదర్శి జి. కృూఎష్ణ కె. మనోచారిలకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ రమేష్ పదవీకాలం పూర్తి కావడంతో వంశీకృూ ఎష్ణ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆయన కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట సర్కిల్ విధులు భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జి. కృూఎష్ణ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం ఆయా



డివిజన్లలో ప్రజా సమస్య ఆమోదయోగ్యమైన అభివృూఎద్ధి పనులకు ప్రజలకు సహకరించాలన్నారు.

# పంచదాయ వృత్తిదారులందని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కులస్తుల పరిగణించాలి

## ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిరసన



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : పంచదాయ వృూఎత్తిదారులందని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కులస్తుల పరిగణించాలని బుధవారం నాడు రాష్ట్ర విశ్వబ్రాహ్మణులు ఏకమై ఎల్బీనగర్ నియోజకవర్గము ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, శ్రీకాంత్ చారి, పూలే విగ్రహాల ఆత్మసాక్షిగా బీసీ కులగ ణన లో పంచదాయలను కులవృూఎత్తులుగా చిత్రీకరిస్తూ విభజిస్తూ బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము విశ్వకర్మ/ విశ్వబ్రాహ్మణుల ము మాత్రమే అని వివరిస్తూ మహనీయుల ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టి బీసీ కమిషన్ తుది జాబితా సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వర్ణకార వృూఎత్తులు చేస్తున్న తమ సంఘీయులను విడివిడి కులాలుగా పరిగణించకుండా పంచదాయ వృూఎత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, ( విశ్వకర్మ ల)ను ఒకే కులస్తులుగా పరిగణించి, బీసీ కుల గణనలో ఎన్యూమరేట్ చేయాలని కోరారు. ఈ విషయంపై తగు మార్గదర్శకాలు విడుదల చేయాలని బీసీ ప్రత్యేక (డెడికేటెడ్) చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు విన్నపించామని అన్నారు. బిసి కుల గణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, తగిన మార్గదర్శకాలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు, కమ్మరము, వడ్రంగం, కంచరి, శిల్పి, స్వర్ణకార సాంప్రదాయ వృూఎత్తులను చేస్తున్న వారందరూ విశ్వబ్రాహ్మణ,( విశ్వకర్మ)లే అని అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలను గతంలో జరిగిన జనాభా గణనలో వృూఎత్తులనే కులాలుగా భావించి ఎన్యుమరేషన్ చేయడం జరిగిందని అన్నారు. దానివలన తాము అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడి వెనుకబడి అభివృూఎద్ధికి నోచుకోలేదని వారు తెలిపారు.

# రుద్రా అశోక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : శస్త్ర చికిత్స చేయించుకున్న రుద్ర అశోక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను బుధవారం జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృూఎషి చేసే డివి జన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు పూర్తి చేసుకున్న హిటాచీ వంటారా గ్లోబల్ డెవలప్‌మెంట్ డెలివరీ సెంటర్,

## ఇన్నోవేషన్, మల్టీ ఇండస్ట్రీస్ రంగాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది

హైదరాబాద్, మేజర్ న్యూస్: హిటాచీ వంటారా, డేటా స్టోరేజ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు హైబ్రిడ్ క్లౌడ్ మేనేజ్మెంట్ సేవలు అందించే హిటాచి లిమిటెడ్ అనుబంధ సంస్థగా ఉంది. ఇది నేడు హైదరాబాద్ లో గ్లోబల్ డెవలప్మెంట్ డెలివరీ సెంటర్ ఐదవ వార్షికోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 300 మంది కస్టమర్లకు అసాధారణమైన ఐటి సేవలను అందించడంలో కంపెనీ నిబద్ధతను హైలైట్ చేసే మైలురాయిగా అభివర్ణించవచ్చు. మల్టీ ఇండస్ట్రీస్ రంగాలలో హిటాచీ వంటారా ప్రపంచ సేవా సామర్థ్యాలను మెరుగుపరచడంలో ఆవిష్కరణలను నిర్వహించే కేంద్రంగా కీలకపాత్ర పోషించింది. గత ఐదు సంవత్సరాలుగా, జిడిడిసి 100% డెలివరీ సక్సెస్ రేట్తో అసాధారణమైన సేవలు, వినూత్న పరిష్కారాలకు వ్యూహాత్మకంగా మార్గం చూపిస్తోంది. దీంతో ఈ సంస్థ ఐఎస్ఓ 9001, 20000-1, 27001, ఎస్ఓసి 2, ఐఓసి 22301తో సహా అన్నీ పరిశ్రమల సర్టిఫికేట్స్ని కలిగి ఉండి, సేవ, సేఫ్టీ, నాణ్యత నిర్వహణ అత్యున్నత ప్రమాణాలను పనిచేస్తుంది. జిడిడీసీ స్కిల్ అభివృూఎద్ధి కార్యాచరణకు కేంద్రంగా మారింది. హిటాచీ వంటారా ఉత్పత్తులకు ప్రత్యేక సేవలతో పాటు స్టోరేజ్, ఫైల్, కంటెంట్, డేటా రక్షణ, హైబ్రిడ్ క్లౌడ్లో మల్టీ-వెండర్ సొల్యూషన్ లను అందిస్తుంది.



# ఘనంగా లక్ష్మీనారాయణ దేవస్థానంలో అన్నకూట్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; సికింద్రాబాద్ జనరల్ బజార్ లో గల అతి పురాతన దేవస్థానమైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో బుధవారం అన్నకూట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం శుద్ధ పంచమి నాడు దేవస్థానం వారు స్వామి వారికి ఈ అన్నకూట్ నిర్వహిస్తుంటారు. అన్న కూట్ కార్యక్రమంలో భాగంగా పోటు (వంటశాల)లో వండిన పులిహోర, లడ్డు, బూందీ, దద్దోజనం, క్షీరాన్నం, కదంబం తదితర నైవేద్యాలను పూర్తిగా స్వామివారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని భక్తులకు శాత్తుమురై గోష్టి ( సహ పంక్తి ) లో ప్రసాద వితరణ చేశారు. ఈ అన్నకూట్ కార్యక్రమానికి సికింద్రాబాద్ నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అనువంశిక ధర్మకర్తల సహకారంతో అన్ని ఏర్పాట్లను చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మాలు అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు గుమిడెల్లి శ్రీనివాస్, గుమిడెల్లి రవీందర్ లు మాట్లాడుతూ.... ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పరమాత్ముడు గోవర్ధన్ గ్రామంలో దేవేంద్రుని ఆగ్రహం నుండి గ్రామ వాసులను కాపాడడానికి తన చిటికెన వేలు తో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి ఏడు రోజుల పాటు వారిని కాపాడడానికి, అందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు తమ తహత్తు మేరకు



వివిధ రకాల ఆహార పదార్ధాలను తయారు చేసే ఆయనకు పెట్టారు. అందు వల్ల ప్రతి కార్తీక పంచమి నాడు ఇలా స్వామి వారికి అన్నకూట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# డిసెంబర్ నాటికి మౌలాలి గుట్టపై రాంప్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:మౌలాలి గుట్టపై రాంప్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సంబంధించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మౌలాలి గుట్టమీద దైవ దర్శనానికి వెళ్లే భక్తులు నేరుగా గుట్ట మీదికి వాహనాలు తీసుకెళ్లే విధంగా రాంప్ నిర్మించేందు కు గతంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రూ 20 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. వై.వి.ఆర్. ప్రాజెక్ట్స వారు 2021 వ సంవత్సరం జనవరి నెలలో ఈ పనులు ప్రారంభించారని తెలిపారు. అయితే 2024 డిసెంబర్ నాటికి ర్యాంప్ పనులు పూర్తి చేయాలని నిబంధనలున్నా, ఇప్పటి వరకు కేవలం 50 శాతమే పనులు పూర్తి అయినట్లు చెప్పారు. సాంకేతిక పరమైన విషయాలపై చర్చించి, పనులు ఎత్తులో జరుగుతున్న కారణంగా భద్రత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. లేకుంటే ఈ విషయమై అవసరమైతే శాసన సభలో తాను గళం విప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స డిఈ రేణుక, ఎఈ. ప్రశాంత్, స్థానిక నాయకులు అమీనుద్దీన్, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, ఇబ్రహీం, వంశీ ముదిరాజ్, రజాఅలీ, నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ఏకైక లక్ష్యం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాలగూడా లోని జాతీయ సేవ సంఘం నుంచి చిన్మయి మార్గ్ వరకు రూ 1 కోటి 20 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులను, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. కాలనీలలో స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తనకి చెప్పాలని, తగిన నిధులు మంజూరు చేయించి ఆయా అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో



డీఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, గౌతమ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, నాయకురాళ్ళు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి నా వంతు కృషి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం గాజులరామారంలోని ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆదర్శనగర్ కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధిదీపాల త పాటు ఇతర సమస్యలను మాజీ ఎమ్మెల్యేకు కాలనీ సభ్యులు వివరించారు. సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శివశంకర్, దయాకర్, కృష్ణ, బాపి రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, విజయభాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని హబ్సిగూడలో వైబ్స్ హెల్త్‌కేర్ ఆరవ కేంద్రం బ్రహ్మాండ ప్రారంభం



సికింద్రాబాద్ నుంచి న్యూస్; వైబ్స్ హెల్త్కేర్ వెల్నెస్, డెర్మటాలజీ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్ – నటి తేజస్వి మదివాడ, వైబ్స్ హెల్త్కేర్ వ్యవస్థాపకుడు ఎండీ లలిత జైన్తో కలిసి లాంచ్ చేశారు హెల్త్కేర్ హబ్సిగూడ. ఈ సందర్భంగా ఎండి లలిత జైన్ మాట్లాడుతూ వైబ్స్ హెల్త్కేర్ అధునాతన స్లిమ్మింగ్ మరియు బాడీ కాంటౌరింగ్ ట్రీట్మెంట్స్ నుండి స్కిన్ రిజువెనేషన్ మరియు హెయిర్ కేర్ వరకు సమగ్ర సేవలకు ప్రసిద్ధి చెందింది అని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## గడ్డం ఝాన్సీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్లోని నర్సాపూర్ చౌరస్తాలో చిత్తరమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ ప్రక్కన బారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్తరమ్మ బస్తి డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి జాంబియా దళిత శ్రీ శక్తి కన్వీనర్ హైకోర్టు లాయర్ గడ్డం ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కులాల వర్గలకు వారికి భారత రాజ్యాంగంలో సమన్యాయం చేశారని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా చిత్తరమ్మ డబుల్ బెడ్ రూమ్ బస్తికి చెందిన గౌతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాఖయ్య, సామెల్ , విజయభాస్కర్, అంజన్న, స్వరూప, లక్ష్మి, అరుణ, సరోజ, రాధ, అనురాధ, జ్యోతి, శాంతమ్మ, శాంతి, లక్ష్మమ్మ, లత, రాఘవయ్య, సత్యం, ప్రసాద్, అనురాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పేటీఎం కొత్త యూపిఐ స్టేట్ మెంట్ డౌన్‌లోడ్ సేవ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : పేటీఎం కొత్త యూ పి ఐ స్టేట్ మెంట్ డౌన్ లోడ్ సేవను ప్రారంభించింది, దీనితో ఖర్చులను పర్యవేక్షించడం మరియు టాక్స్ ఫైల్ చేయడం సులభం అవుతుందిభారతదేశంలోని ప్రముఖ పేమెంట్ మరియు ఫైనాన్షియల్ సర్వీస్ కంపెనీ అయిన పేటీఎం, వినియోగదారులు తమ ఖర్చు లను పర్యవేక్షించడానికి మరియు టాక్స్ ఫైలింగ్ ను సులభతరం చేయడానికి సహాయపడే కొత్త యూ పి ఐ స్టేట్ మెంట్ డౌన్ లోడ్ సేవను ప్రారంభించింది. ఈ సేవ ద్వా రా వినియోగదారులకు సుస్పష్టమైన మరియు క్లియర్ స్టేట్ మెంట్ లభిస్తుంది, దీనితో బడ్జెట్ ప్రణాళికను సులభంగా చేయవచ్చు మరియు ఖర్చు లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ప్రస్తుతం ఈ సేవ పిడిఎఫ్ ఫార్మా ట్ లో అందుబాటులో ఉంది, త్వరలో ఎక్సెల్ ఫార్మా ట్ కూడా అందుబాటులోకి రానుంది. వినియోగదారులు తమ అవసరానికిఅనుగుణంగా ఏదైనా తేదీలేదా ఆర్థిక సంవత్సరానికిసంబంధించిన స్టేట్ మెంట్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ పేమెంట్ల వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సేవ వినియోగదారుల పారదర్శకత మరియు సులభమైన ఆర్థిక నిర్వహణ అవసరాలను తీర్చడానికి తోడ్పడుతుంది. ఈ సేవలో వినియోగదారులు లావాదేవీ మొత్తం, లబ్ధిదారుని వివరాలు,బ్యాంక్ ఖాతా సమాచారం మరియు టైమ్ స్టాంప్ వంటిఅన్ని వివరాలను సులభమైన ఫార్మా ట్ లో చూడవచ్చు .యూ పి ఐ స్టేట్ మెంట్ డౌన్ లోడ్ సౌకర్యం బ్యాలెన్స్, హిస్టరీ విభాగంలో లభిస్తుంది, అక్కడినుండివినియోగదారులు కొన్నిక్లిక్ లోనేతాము కోరుకున్న తేదీయొక్క స్టేట్ మెంట్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. పేటీఎం ఈ సందర్భంగా పేటీఎం ప్రతినిధి మాట్లాడుతూ, మా లక్ష్యం మొబైల్ పేమెంట్లను సులభతరం చేయడం మరియు వినియోగదారులకు సౌకర్యం కల్పించడం . యూ పి ఐ స్టేట్ మెంట్ డౌన్ లోడ్ సేవతో, వినియోగదారులు తమ లావాదేవీల పూర్తి సమాచారాన్ని సులభంగా పొందగలుగుతారు, దీని ద్వా రా వారు తమ ఖర్చు లను మెరుగ్గా అర్థం చేసుకోవచ్చు మరియు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవచ్చు అని అన్నారు

# తెలంగాణ సాహిత్య అకాడమీలో దాశరథి వర్ధంతి



ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : దాశరథి రచనలు చదవకపోతే దాశరథికి నష్టం కాదు కానీ నేటి కవులకు, రచయితలకు యువతరానికి తద్వారా సమాజానికి చాలా నష్టం అని నందిని సిద్ధారెడ్డి అన్నారు. మహాకవి దాశరథి కృాఎష్ణమాచార్య 37వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షతన జరిగిన సభలో దాశరథితో అనుబంధం కలిగిన అనేకమంది సాహితీవేత్తలతో ఓ సాహితీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది అకాడమీ. ఈ సందర్భంగా దాశరథి రాసిన కథలను ఏరి కూర్చి నిప్పు పూలు పేరుతో ఓ కథ సంపుటిని వెలువరించింది. ఈ కథా సంపుటిని ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నందిని సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ దాశరథి పేరుతో ఓ స్మారక భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతగానో ఉందని సూచించారు. ఈ సభలో టి. ఉదయవర్లు ప్రసంగిస్తూ దాశరథితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ దాశరథి కథల వైషిట్యాన్ని వివరించారు. ఇదే కార్యక్రమంలో అకాడమీ ప్రచురిస్తున్న ప్రస్తుత వునాస సంచికను ఆవిష్కరించారు. అలాగే నిప్పువూలు అన్న కథను వివరిస్తూ దాశరధితో తనకు గల అనుబంధాన్ని తెలిపారు. ఆనందాచారి ప్రసంగిస్తూ దాశరథి కథల్లోని దిక్కారతత్వాన్ని ఎత్తి చూపారు. శరత్ చంద్ర ప్రసంగిస్తూ దాశరథి సినీ గేయాల వైశిష్టాన్నిఅద్భుతంగా ఆవిష్కరించారు. రూప్ కుమారు డబ్బికారు దాశరథి కథలను వివరించారు. ఆచార్య పిల్లలమర్రి రాములు ప్రసంగిస్తూ సంస్కృాఎతంలో వల్లభాచార్య రాసిన కీర్తనలను సినీ గేయాలుగా దాశరథి ఎంత అద్భుతంగా మలిచిరో ఆ విధానాన్ని వివరించారు. దాశరథి కూతురు, అల్లుడు గౌరీ శంకర్ ప్రసంగిస్తూ తెలంగాణ సెక్రటేరియట్లో తెలంగాణ తల్లి విగ్రహం కింద నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే దాశరథి మాటల్ని పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంటా మనోహర్ రెడ్డి కే ప్రభాకర్ ఆచార్య డాక్టర్ ఎస్ రఘు తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# జియాగూడలోని కేశవస్వామినగర్ బస్తీకి తాగునీటిలో తీవ్ర ఇబ్బందులు-దర్పల్లి నర్సింహులు

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడలోని కేశవస్వామినగర్ బస్తీకి అల్లంబండ మినీ రిజర్వాయర్‌నుంచి తాగునీటి సరఫరా కావడంవల్ల,జియాగూడకు చివరలోనున్న కేశవస్వామినగర్ బస్తీవారులు తాగునీటికోసం నానాఅవస్థలకు గురిఅవుతున్నారని,తమ బస్తీవాసులు తాగునీటికోసం పడుతున్న ఇబ్బందులను తొలగించాలంటూ బుధవారం రెడ్‌హిల్స్‌లోగల జలమండలి డివిజన్-4 జి.ఎం. జాన్ షరీఫ్‌ను జియాగూడ డివిజన్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షులు దర్పల్లి నర్సింహులు ప్రత్యేకంగా ఆయననుకల్సి వినతిపత్రం అందజేశారు. తమ బస్తీవాసులు తాగునీటికోసం పడుతున్న ఇబ్బందులను తొలగించి,లోప్రెషర్‌తో నీటిని సరఫరా చేయకుండా,ప్రెషర్‌ను పెంచి, తాగునీటి సరఫరా సమయాన్ని మరింత పెంచేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన జి.ఎం. కు సమర్పించిన వినతిపత్రంలో దర్పల్లి నర్సింహులు కోరారు. ఇక్కడి సమస్యను జలమండలి డి.జి.ఎం.ను,జియాగూడ సెక్షన్ మేనేజర్‌లనుకూడ కల్సి వినతిపతం అందజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 06) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన వట్టేల సత్యమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం మృతి చెందింది. సత్యమ్మ మృతి విషయాన్ని తెలుసుకున్న బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సహకారంగా మృతురాలి కుటుంబానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వెంకటపూర్ గ్రామానికి చెందిన బాషమోని దుర్గయ్య వృద్ధాప్యంతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సహకారంగా మృతుని కుటుంబానికి 6వేల రూపాలు ఆర్థిక సాయంగా అందజేశారు. రూపాయలు మొత్తం12వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మస్క వెంకటయ్య, వెంకటయ్య గౌడ్, వద్దే మధు, యాదయ్య, జంగయ్య, పరంధాములు, శ్రీశైలం, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సామాజిక సర్వేను ప్రారంభించిన మేయర్ పారిజాతా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 06): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సామాజిక సర్వే ను కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర కుటుంబ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... సర్వేకి కార్పొరేషన్ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా కుటుంబ వివరాలు వారి ఆర్థిక రాజకీయ ఉపాధి ఇలా చాలా విషయాలపై అవగాహన వస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ హైదరాబాదులో బిసి కుల గణన పట్ల మేధావుల సంఘాల సభ్యుల అభిప్రాయాలు తీసుకొని మన రాష్ట్రానికి గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, డి ఈ లు జ్యోతి రెడ్డి, నరసింహరాజు, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాసరెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బండారి మనోహర్, ఇంద్రసేన, బంగారు అనిత ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు : కెఎల్‌ఆర్

★కులగణనతో అన్ని వర్గాలకు సమన్యాయం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు6): సమగ్ర సర్వే ద్వారా పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ క్యాంపు కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ... 6 నుంచి కులగణనను అధికార యంత్రాంగం ప్రారంభించిందన్నారు. ఈనెల 30 నాటికి పూర్తి అవుతుందని కేఎల్‌ఆర్ అన్నారు.ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో వెనుకబాటు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణనపై దిశానిర్ధేశం చేశారని, అందువల్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కుటుంబ సర్వేకు చర్యలు చేపట్టినట్లు కిచ్చెన్న తెలిపారు.స్టికర్స్ వేసిన ఇళ్లకు ముందుగానే సమాచారం ఇచ్చి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు వస్తారని, అందువల్ల పూర్తి సమాచారంతో రెడీగా ఉండాలని సూచించారు.కులగణన పూర్తి చేశాక జనాభా దామాషా ప్రకారం లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏ వర్గం నష్టపోకుండా ఉండేందుకే ఈ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందన్నారు.

## ఇందిరమ్మ మోడల్ గ్రహ నిర్మాణానికి స్థల పరిశీలన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 06): ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టే ఇందిరమ్మ మోడల్ గృహానికి అవసరమైన స్థలాన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి పరిశీలించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని పాత క్వార్టర్లను తొలగించి ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణానికి అవసరమైన 400 చదరపు గజాల స్థలంలో కంపచెట్లు తొలగించి, గోతులు పూడ్చేందుకు మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడినట్లు ఎంపిడిఓ చెప్పారు. అదే విధంగా పరిశీలించిన 400 చదరపు గజాల స్థలంలో చేపట్టే ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణానికి సంబంధించి సర్వేయర్ రవి, ఆర్.ఐ చెన్నకేశవులుకు పలు సూచనలు చేశారు. స్థల పరిశీలన సమయంలో ఎంపిడిఓ వెంట సీనియర్ అసిస్టెంట్ కుమార్, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్టు-పంజాగుట్ట డివిజన్ ఏసిపి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 4వ తేదిన రాత్రి 11.30 గంటల ప్రాంతంలో వెస్ట్‌జోన్ పంజాగుట్ట డివిజన్,మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న గ్యాంగ్ రేప్ కేసును స్థానిక పోలీసులు కేవలం ఒక రోజులోనే గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు నిందితులను బుధవారం అరెస్టుచేసి,వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని పంజాగుట్ట డివిజన్ ఏ.సి.పి. ఓ ప్రకటనలో తె లిపారు. గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు నిందితులు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని,వీరంతా భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు బ్రతుకు తెరువుకోసం నగరానికి వచ్చినట్లు ఆయన చెప్పారు.

## కుల గణన కుటుంబ సర్వే పఢ్బందీగా నిర్వహించాలి

కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 06 ) : సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య కులగణన కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ వివరించారు. బుదవారం కొందుర్గు మండల కేంద్రం గ్రామా పంచాయతి ఆవరణలో కులగణన కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కోక్కటి గా నెరవేరుస్తున్నామని తెలిపారు. సామాజిక కులాల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. స్వాతంత్యం వచ్చిన నాటి నుండి గ్రామాలలో సామాజిక అసమానతలు తొలగలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిడ్డ అయినప్పటికి సమాజంలో అన్ని కులాలకు సమాన అవకాశాలు అన్ని విధాల సమకూర్చే ఉద్దేశ్యంతో రాహుల్‌గాంధీ ఆదేశాల మెరకు పెద్ద ఎత్తున కులగణన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. కులాల పరంగా అతి తక్కువగా జనాబా ఉన్న వారుకూడ రాజకీయంగా, ఆర్థికంగా, మెజారిటి ఉన్న అన్ని కులాలు శాసిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలు అందరికి అందించే విదంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. సమాజ మార్పు కోసమే సమగ్ర సర్వే నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి అనురాద, ఎమ్మార్వో రమేష్ కుమార్ ఎంపిఓ లాలయ్య, పిఏసిఎసి చైర్మన్ దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహిమ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బ్యాగరి రవి, పహల్వాన్, మంత్రి మల్లేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.